SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATHI
PHONE 216
అంబికా కెమికల్ వర్క్స్
నెల్లూరు

303270

ఆంధ్రపత్రిక

Regd. H. No 506 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 56. సంచిక 255

విజయవాడ, శనివారం 20 - 12 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

యూనికెమ్
ఫార్మస్యూటికల్స్‌లో నమ్మకమైన పేరు
నాణ్యత నమ్మకం | పరిశోధన పురోగమనం | వినియోగదారుల సేవ
యూనికెమ్ లేబరేటరీస్ లి॥
బొంబాయి-60. విజయవాడ.

ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు అనువుగా అహ్మదాబాద్ సభ నిర్ణయాలు

కాంగ్రెస్ అధ్యక్షుని స్పష్టీకరణ

సంస్థ బలపడాలంటే సంఖ్యాబలంకన్నా ఐక్యత, క్రమశిక్షణ అవసరమని వివరణ

బెంగుళూరు, డిశంబరు 19:

దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టంచేసి, యితోధికంగా సంపదను ఉత్పత్తిచేసి, ప్రతివారి జీవితాన్ని యిప్పటికన్నా మెరుగు పర్చేందుకు, ఉపయోగకరమైన నిర్ణయాలను, అహ్మదాబాద్ కాంగ్రెస్ సభ చేయగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, కాంగ్రెసు సంస్థను తాము ఇప్పటికన్నా శక్తివంతం చేయబోవడానికి కారణం ఇదేనని ఆయన పేర్కొన్నారు.

అహ్మదాబాద్‌లో జరుగనున్న కాంగ్రెసు సభకు హాజరు కావడానికి వెడుతూ, ఆయన ఇక్కడకువచ్చారు. మైసూరుముఖ్యమంత్రి శ్రీవీరేంద్రపాటిల్, మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నాగప్ప అల్వా కూడా శ్రీ నిజలింగప్ప వెంట వచ్చారు.

సంఖ్య ముఖ్యం కాదని, ఐక్యత, క్రమశిక్షణ ముఖ్యమని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు. సంస్థను శక్తివంతం, విజయవంతం, సమర్థవంతం చేసేది ఇదేనని ఆయన చెప్పారు.

శ్రీ అల్వా విలేకరులతో మాట్లాడుతూ, మైసూరు ప్రతినిధులలో నూటికి 90 మంది అహ్మదాబాద్ సభకు హాజరు కాగలరని తెలిపారు.

బెంగుళూరునుంచి పయనం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం బెంగుళూరునుంచి బయలుదేరారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నాగప్పఅల్వా కూడా ఆయన వెంట ఉన్నారు.

అహ్మదాబాద్‌కు నాయకుల ఆగమనం

అహ్మదాబాద్, డిశంబరు 19 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనిజలింగప్ప ఇక్కడకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలోగల గాంధీనగర్‌లో జరుగనున్న కాంగ్రెసు మహాసభలో పాల్గొనడానికి నేటి మధ్యాహ్నం బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడకువచ్చారు.

విమానాశ్రయంనుంచి ఆయన కారులో గాంధినగర్ వెళ్లారు.

శ్రీ నిజలింగప్ప వెంట మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నాగప్పఅల్వాకూడా వచ్చారు.

మరొక ప్రముఖ నాయకుడు శ్రీ ఎస్.కె. పాటిల్‌కూడా నేడిక్కడకు వచ్చారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ వజుభాయ్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్, ఆయన మంత్రివర్గ సహచరులు, అహ్మదాబాదు మేయర్ శ్రీ నరోత్తం జవేరీ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు శ్రీ పి.బి. గుప్తా, అతుల్యఘోష్ ప్రభృతులు శ్రీ నిజలింగప్పకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

స్వాగత కార్యక్రమం పూర్తి అయిన తరువాత శ్రీ నిజలింగప్ప, కాంగ్రెసు మహాసభ జరుగనున్న గాంధినగర్‌కు కారులో బయలుదేరారు.

ఆయనకారువెనుక 72 ఇతర కార్లు, ట్రక్కులు వెళ్లాయి.

కాంగ్రెసునగర్‌లో జరుగనున్న భారత జాతీయ కాంగ్రెసు 73వ మహాసభకు చివ్వంగా ఈ 73 వామాలు పూరేగింపు జరిగింది.

మహాసభాస్థలి ముఖద్వారం వద్ద గుజరాత్ పి. సి. సి. కార్యదర్శులలో ఒకరయిన శ్రీ బైలాల్‌భాయ్ కాంట్రాక్టర్ శ్రీ నిజలింగప్పను పుష్పమాలాంకృతుని చేశారు.

మోటారు కార్లు పూరేగింపు మహాసభ పందిరి చుట్టివచ్చి ముఖ్యమంత్రి బంగళా దగ్గర ఆగిపోయింది. శ్రీ నిజలింగప్ప ఇక్కడ ఉన్న నాలుగు రోజుల కాలంలోను ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ అతిథిగా ఉం

(మిగతా 5వ పేజీలో)

టెలిఫోన్‌ల తొలగింపు

నోటీసు యివ్వకుండా జరుగుతున్నట్లు రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబరు 19: టెలిఫోన్‌లను తొలగించి యివ్వకుండా వాటిని ఎక్కడ యిస్తారో నోటీసు యివ్వకుండానే ఆ శాఖ వారు తొలగించి వేస్తున్నారని రాజ్యసభలో పలువురు సభ్యులు తీవ్రంగా పేర్కొన్నారు.

శ్రీ పి. ఎ. శర్మ (కాం) యీ విషయాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించి, టెలిఫోన్‌శాఖవారు తమలోపం కారణంగా బిల్లులు తెల్లించటం వాయిదా పడినవారే తీగెలను కత్తిరించి వేయటం జరుగుతున్నదని పేర్కొన్నారు.

టెలిఫోన్‌లను తొలగించేముందు వందా పాలాకు టెలిఫోన్ ద్వారా పోస్టు ద్వారాకూడా నోటీసు యివ్వటం జరిగింది అని కమ్యూనికేషన్‌శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ చెప్పారు.

దీనిపై ప్రేమ్‌మనోహర్ (జనసంఘ్) రాజ్యసభ్యుడు (ఎమ్. ఎల్. సి.) ప్రభృతులు అభ్యంతరం తెలిపారు. సరియైన పద్ధతి అనుసరించాలని వారు కోరారు. నోటీసు యివ్వని సందర్భాలున్నాయని వారు అన్నారు.

ప్రజాస్వామిక సోషలిజం సాధన

గాంధేయ మార్గంలో కృషి : సేవాదళ వలంటీర్ల సభలో మొరార్జీ ఉద్బోధ

కాంగ్రెస్‌నగర్, డిసెంబరు 19:

కాంగ్రెస్ సంస్థతో పాత్తుగల సేవాదళ స్వచ్ఛంద సేవకులు, మహాత్మాగాంధీ సిద్ధాంతాలైన సత్యం, అహింస, నిర్మాణాత్మకత్వం ప్రాతిపదికగా దేశంలో ప్రజాస్వామిక సోషలిజాన్ని ప్రవేశ పెట్టాలని, మాజీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఉద్బోధించారు.

గుజరాత్‌లోని వివిధ జిల్లాలకు చెందిన 12 వందల మంది సేవాదళ స్వచ్ఛంద సేవకులు హాజరైన సభలో ప్రసంగిస్తూ, "సర్వోదయం" సాధ్యవాదానికి మొదటిమెట్టు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజలు బుద్ధిపూర్వకంగా సహకరించుకున్నందువల్ల జరిగే మార్పు మాత్రమే ఎవరికిని స్వార్థ రహితులుగా వుండడానికి ఉత్తేజాన్ని ఇవ్వగలదని ఆయన చెప్పారు.

క్రమశిక్షణ పాటించవలసిందని, ప్రాణాలకు కూడా లెక్కచేయకుండా గాంధేయ ఆదర్శాలను ఆచరించవలసిందని శ్రీ దేశాయ్ స్వచ్ఛంద సేవకులను కోరారు. రానున్న శిక్షణ దినాలలో ఇతరులు వారిని చూసి ఉత్తేజం పొందగలరని, మహాత్ముని కన్నా మన వ్యక్తిత్వం చిన్నదే అయినప్పటికీ, వారు కూడా వచ్చి తమతో కలిస్తే ప్రజల సంక్షేమంకోసం గాంధీజీ కన్న ఎక్కువ కృషి చేయగలరు తామని శ్రీ దేశాయ్ చెప్పారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ మాట్లాడుతూ, సంస్థ అయిక్యత, క్రమశిక్షణలకు కాంగ్రెస్‌లోని రెండు పార్టీల భవిష్యత్తుపై ఎంతో ప్రభావం వుండగలదని పేర్కొన్నారు.

న్యూయార్క్, డిశంబరు 19 : పశ్చిమాసియా సమస్య పరిష్కారం కోసం నాలుగు ఆఫ్రో రాజ్యాల ప్రతినిధులు నిన్న ఇక్కడ చర్చలు తిరిగి ప్రారంభించారు.

ఈ సమావేశం అమెరికా ప్రతినిధి చార్లెస్ యోస్ట్ గృహంలో రెండు గంటలపాటు జరిగింది. చర్చల అనంతరం ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

కాంగ్రెస్ నాయకులను నిందించే పోస్టర్లు

అహ్మదాబాద్ ప్రధాన వీధుల్లో ప్రత్యక్షం

అహ్మదాబాద్, డిశంబరు 19 : కాంగ్రెసు నాయకులు, "అభివృద్ధి నిరోధక స్వార్థపూరిత శక్తులతో" పాత్తు పెట్టుకుంటున్నారని ఆరోపిస్తూ, నేడు అహ్మదాబాద్‌లోని ప్రధాన మార్గాలలో హిందీ, ఇంగ్లీషు భాషల్లో పోస్టర్లు అవతరించాయి. గాంధినగర్‌లో కాంగ్రెసు సభ నేడే ప్రారంభమవుతున్నది.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దల్‌జిత్‌సింగ్ డెల్ పేరిట వెలువడిన ఒక పోస్టర్‌లో ఇలా ఉన్నది : "సిండికేట్ నాయకులు, కాంగ్రెసు ఆదర్శాలైన, మతాతీత వ్యవస్థ, సోషలిజంలకు బద్ధశత్రువులయిన మతతత్వ జనసంఘంతోను, అభివృద్ధి నిరోధక స్వార్థపూరిత శక్తులతోను పాత్తు పెట్టుకున్నారు."

పార్లమెంట్ సభ్యుడు శ్రీ శశిభూషణ్ పేరుతో వెలువడిన పోస్టర్‌లో ఇలా ఉన్నది : "మతదురభిమానంపై పోరాడుతూ మహాత్మా గాంధి అమరుడైనా, అభివృద్ధి నిరోధక శక్తులైన జనసంఘంలో పాత్తు పెట్టుకుని ప్రోత్సహించి [illegible] అడ్డుకోవాలని మొరార్జీ దేశాయ్ [illegible]."

అపోల్లో—12 వ్యోమగాములు చంద్రమండలంనుంచి తెచ్చిన శిలలో ఒకటి. దీనిని లెక్సాన్‌లోని లూనార్ రిసీవింగ్ లేబరేటరీలో పరీక్షించబడింది. "ఇది చాల బలంగా విపరీతమయిన శిల. ఈ శిలకు అరుదైన అర్థాలు లభ్యాలయ్యాయి. దీని పొర్లాలను పలుచగా గాజుపొరలా కప్పివుంది. ఈ గాజు శిలలోని వివిధ భాగాలను గమ్మలాగ కలిపివేస్తుంది. దీనిలో మరోల్క పడడంవల్ల చంద్రమండలంలో గ్రహశిలలు సంభవించినప్పుడు ఎగిరి పైకి విసరివేయబడి, చంద్రోపరితలంపై పడిలోగా కరగిన శిలధాతువుపై పొరలాగా అవరించిన అగ్నిశిలాభాగం అయివుంటుంది" అని పరిశోధన జరిపిన వైజ్ఞానికులు అంటున్నారు.

భరణాల రద్దుకు సత్వర చర్యలు

ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ రాజ్యసభ తీర్మాన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 :

పార్లమెంటు బడ్జెట్ సమావేశానికి ముందుగా మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దుకోసం చట్టరీత్యాను, ఇతరత్రాను తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించబడిన ఒక అనధికార తీర్మానాన్ని రాజ్యసభ నేడు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించింది.

తొలుత దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక ప్రకటన చేస్తూ, రాజభరణాల రద్దు సమస్యను మధ్యస్థపూర్వకంగా సంప్రతింపులద్వారాను పరిష్కరించాలని ప్రభుత్వం కోరుతున్నదని చెప్పారు.

మాజీ సంస్థానాధీశులతో ఈ నెల 24వ తేదీనుంచి ప్రభుత్వం చర్చలు జరుపుతుందని ఆయన చెప్పారు.

మాజీ సంస్థానాధీశుల భరణాలను ఇతర సౌకర్యాలను వెంటనే రద్దు చేయాలని రాజ్యసభలోని అన్నిపక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ బంకా బెహారీదాస్ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై చర్చజరిగిన సందర్భంలో సభ్యులు పైవిధంగా కోరారు.

మధ్యే ప్రదేశ్‌లో పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రారంభం కావడానికి ముందే రాజభరణాలను ఇతర సౌకర్యాలను రద్దు చేయాలని శ్రీ దాస్ తన తీర్మానంలో కోరారు.

మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక సౌకర్యాలపై ప్రభుత్వం వారితో అంగీకారానికి వచ్చినదని నిర్ణీతవ్యవధి లేకుండా ఈ ఒప్పందానికి ప్రభుత్వం అంగీకరించినదా అని శ్రీ దాస్ ప్రశ్నించారు.

భరణాల సమస్యపై ఎంజీ సంస్థానాధీశులతో చర్చలు జరుపవలసినట్లు ప్రధానమంత్రి ఇప్పటికే చెప్పడం విడ్డూరంగా వున్నదని అయన అన్నారు.

శ్రీ లోక్‌నాథ్ మిశ్రా స్వతంత్ర తీర్మానంపై చర్చ ముగించాలని పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి. సి. పి. ఐ. కి చెందిన కాంగ్రెసు సభ్యులు కోరగా సభవారు ఆమోదించారు. అప్పుడు రాజభరణాల రద్దు సమస్యపై పి. ఎస్. పి. సభ్యుడు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. ఖోల్‌గడే చర్చకు తీసుకున్నారు.

భరణాల రద్దు తీర్మానాన్ని సభవారు ఈ రోజునే ఆమోదించాలని ఈ తీర్మానం బొంబాయి కాంగ్రెసు మహాసభలముందుకు వెళ్లే అవకాశం వుంటుందని శ్రీ ఖాపర్డేగుప్తా మితవాద కమ్యూనిస్టు చెప్పారు.

శ్రీ మిశ్రా ప్రతిపాదించిన తీర్మానం కూడా వివాదగ్రస్తమైనదే కాని ప్రజల ప్రయోజనాలకు సంబంధించినదేనని అందు చేత దీనిపై చర్చను మధ్యలోనే విరమించరాదని శ్రీ ఎస్. ఎస్. భండారి జనసంఘం కోరారు.

రాజభరణాల సమస్యపై తీర్మానం అవసరమని ప్రభుత్వమే ఒక ప్రకటన చేయవచ్చునని ఆయన సూచించారు.

"భరణాలరద్దుకు మీరు వ్యతిరేకం అనే అభిప్రాయాన్ని సభవారికి కలిగించవద్దు" అని శ్రీ రాజనారాయణ్ (ఎస్.ఎస్.పి), జనసంఘం, స్వతంత్రపార్టీలకు సలహా యిచ్చారు.

తొలుత శ్రీ చవాన్ మాట్లాడుతూ వచ్చే బడ్జెటు సమావేశానికి ముందే రాజభరణాల సమస్యపై ప్రభుత్వం తుది నిర్ణయాన్ని తాగలదని చెప్పారు.

అయితే దీనిపై తీర్మానం ఆమోదించాల్సిన అవసరం లేదు అనే విషయాన్ని సభవారికి విడిచిపెడుతున్నామని ఆయన తెలిపారు.

పి. ఎస్. పి. సభ్యుని తీర్మానానికి రెండు సవరణ తీర్మానాలు ప్రతిపాదించబడ [illegible] పి. ఎస్. పి. [illegible] ఒక సభ్యుడు మాత్రం [illegible]

పాగాకు కార్మికులకు వేతన సంఘం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, డిశంబరు 19:

పాగాకు పరిశ్రమలోని కూలీలకు వేతన నిర్ణాయకసంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్లు రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జి. సంజీవ రెడ్డి నేడు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

రాష్ట్రంలో వేతన సంఘాన్ని నియమించడం ఇదే ప్రథమమని, ఇది సుమారు రెండు లక్షలమంది కార్మికులకు వర్తించగలదని మంత్రి చెప్పారు. పాగాకు పరిశ్రమ చాలా ముఖ్యమైనది కావడంవల్లను, ఇతర పరిశ్రమలకన్నా దీనిది పైచేయి అవుతున్నందువలను ఈ పరిశ్రమకు వేతన సంఘాన్ని వేయడం అవసరమని ప్రభుత్వం భావించింది. దీనికితోడు పాగాకు పరిశ్రమలోని కూలీల రేట్లలో చాలా తేడాలు ఉన్నందున ఈ పరిశ్రమలో [illegible] కార్మికులు ఎక్కువగా ఉంది. [illegible] రేట్లు [illegible] కీజనులో రెండు నుంచి ఆరు రూపాయల వరకు ఉన్నాయి.

రాష్ట్రంలోని పాగాకు పరిశ్రమ పని చేస్తున్న తీరును, కార్మికుల పరిస్థితులను, వారికి ఇస్తున్న వేతనాలను ఈ వేతన సంఘం పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. అందరికూలీ రేట్లను శాసనం సమానం చేయగలదని, అందువల్ల కార్మికుల ఉద్యోగపరిస్థితులు మెరుగు కాగలవని, ఎలాంటి పిర్యాదులు లేకుండా కార్మికులు పనిచేసి, పాగాకు పరిశ్రమను తోడ్పడగలరని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

నిజలింగప్పకు నల్లజండాలు

42 మంది కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

గాంధినగర్, డిసెంబరు 19 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేటి మధ్యాహ్నం ఇక్కడకువచ్చారు. శ్రీ నిజలింగప్పకారు, ఆయనవెంట వున్నకార్లు విమానాశ్రయం నుంచి మహాసభల ప్రదేశానికి బయలుదేరిన సందర్భంలో ఉభయ కమ్యూనిస్టుపార్టీలకు చెందిన కార్యకర్తలు విమానాశ్రయం వెలుపల పెద్దప్రదర్శన జరిపారు.

కార్లు ప్రయాణమై వెడుతుండగా మరొకచోట కొంతమంది నల్లజండాలు, పాదరక్షలు పైకెత్తి చూపారు. పోలీసులు వీరిని వెనుకకు నెట్టేశారు.

ప్రదర్శనలు జరిపిన కమ్యూనిస్టు కార్యకర్తలలో 42 మందిని, పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

సరిహద్దు ప్రాంతాల భద్రతకు చర్యలు

చవాన్ ప్రకటన: నేర నిరోధకచట్టం రద్దుకానున్న ఉపయోగ ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 :

నేర నిరోధక చట్టాన్ని భద్రతా చర్యలకు పరిమితం చేయడంపై ప్రతిపక్ష నాయకులు నిర్దిష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేయవలసిందని సరిహద్దు ప్రాంతాలలో భద్రతకు సంబంధించి ప్రభుత్వం ఇతర ప్రతిపాదనలను గురించి ఆలోచించవలసివుందని నేడు లోక్‌సభలో దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియజేశారు.

నేర నిరోధక చట్టం గడువు ఈ నెల 31వ తేదీన సమాప్తమవుతుంది.

సరిహద్దు ప్రాంతాలకు ఎర్పింప జేయడానికి పరిమిత రూపంలో నేర నిరోధక చట్టం కండి ఉన్నట్లయితే తాను సంతోషించేడినని ఆయన అన్నారు.

శ్రీ రాజారి ఆడిగిన ప్రధాన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ ఈ నెల 31వ తేదీతో ముగుస్తున్న ఈ చట్టం గడువును తిరిగి పొడిగించే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు.

చట్టాన్ని పొడిగించరాదన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఇంత అకస్మాత్తుగా తీసుకోవడానికి కారణమేమిటని ప్రశ్నించగా, మంత్రి సమాధానం చెబుతూ పరిస్థితిలో తీవ్రమైన మార్పు సంభవించినదని రాజకీయ పరిస్థితిలో వచ్చిన మార్పులే దీనికి కారణమని ఆయన తెలిపారు.

శ్రీ కె. ఎల్. గుప్తా (జనసంఘం) మాట్లాడుతూ పాక్, చైనాలతో యుద్ధ శిక్షణ పొంది భారత్‌కు తిరిగి వస్తున్న నాగాలు, మిజో విద్రోహుల విషయంలో ప్రభుత్వం ఎటి చర్యలు తీసుకుంటుందని అడిగారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ నాగభూమి, మిజో జిల్లా, మణిపూర్, త్రిపురాలలో కొనసాగుతున్న పరిస్థితిపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోనడానికిగాను, తాను నిన్న ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించానని నేర నిరోధక చట్టాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించే విషయమై సాధ్యాసాధ్యాలు కారానికి రాగల అవకాశం కలదని, కాని ప్రతిపక్ష నాయకులు తమ వైఖరులను స్పష్టంగా తెలియలేదని తెలియజేశారు.

—:o:—

లోక్‌సభనుంచి మార్క్సిస్టుపార్టీ సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, డిశంబర్ 19 : దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌ను ఉద్దేశించి లోక్‌సభలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయీబసు వాడిన ఒక పదాన్ని పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నదని రికార్డు నుంచి సభపతి తొలగించారు. కాని శ్రీ బసు అదే పదాన్ని తిరిగి పదే పదే ఉపయోగించడంతో ఆయన (బసును)ను సభనుంచి వెళ్లిపోవలసినదిగా సభపతి ఆదేశించారు.

ఆ పదాన్ని ఉపసంహరించుకోనడంగాని, సభనుంచి వెళ్లిపోవడంగాని చేయవలసినదిగా సభపతి చెప్పగా, పదాన్ని ఉపసంహరించుకోవడం కన్నా తాము సభనుంచే వెళ్లిపోగలమని శ్రీ బసు చెప్పారు. ఆ పదాన్ని ఉచ్చరిస్తూ శ్రీ బసు బయటికి వెళ్లిపోయారు.

శ్రీ ధిలాన్ సభాపతి అయిన, తర్వాత తొలిసారిగా ఒక సభ్యుని బయటికి పంపివేస్తున్నారని ఎంతో మార్క్సిస్టుసభ్యుడు శ్రీ ఉమానాథ్ చెబుతూ, ఇందుకు విరుద్ధంగా తాము సభనుంచి వాకౌట్ చేయనున్నట్లు తెలిపారు. అంత ఆయనతోపాటు మార్క్సిస్టు పార్టీ సభ్యులంతా సభనుంచి నిష్క్రమించారు.

—:o:—

శ్రీ గోవిందమీనన్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : రైల్వేశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ నేడు అస్వస్థుడయినారు.

నేడు లోక్‌సభలో రైల్వేమంత్రిత్వశాఖ అనుబంధ పద్దులను సభవారు చేపట్టిన సందర్భంలో ఉపసభాపతి శ్రీ జి. జి. స్వెల్ ఒక ప్రకటన చేస్తూ, శ్రీ గోవిందమీనన్ తీవ్ర అస్వస్థులైనారని వైద్యుల సలహాపై ఇంటిలోనే వున్నారని చెప్పారు.

మోడరన్‌గా వుంటుందని నాపేరు హాజీ మోహన్ రావుగా మార్చుకున్నా. భద్రాచలం అడవిలోకి వెళ్లేదారిలోనే మావూరు... పేరు జగడాలపల్లి. రాగానే మొట్టమొదటే మాఇల్లు వస్తారా? రండి. చూడండి!
భాస్కర్ పిక్చర్స్
బందిపోటుభీమన్న
రచన దేవులపల్లి కృష్ణశాస్త్రి దర్శకత్వం ఎం. మల్లికార్జునరావు

పురాతన కళాఖండముల సేకరణ

క్రొత్తఢిల్లీలోని నేషనల్ మ్యూజియంకు చెందిన ఆర్ట్‌సర్చ్‌కమిటీ వారు 1969—70 సంవత్సరమునకు 1970 సంవత్సరం జనవరి 17వ తేదీ నుంచి 19 వరకు సెంట్రెనరీహాల్, గవర్నమెంట్ మ్యూజియం, మద్రాసునుండు సమావేశమై 1857కు పూర్వమునకు సంబంధించి ఈ క్రింది ముఖ్యమైన అంశములకు చెందిన కళాఖండములను కొనుగోలు చేయుటకు ఎన్నిక చేయుదురు.

(1) శిల, లోహము, దారు శిల్పములు —ప్రాచీన పురియు మధ్య నాగరికతలకు (మౌర్య, శుంగ, కుషాణ, గుప్త, కాశ్మీర, సుర్జర, ప్రతీహార, పాల, సేన, గుహదవల,చాళుక్య రాష్ట్రకూటుల, హొంబల, హోయసల, తూరు)— గంగ, ప్రాచీన దక్షిణ భారత, పల్లవ, చోళ, చేర, పాండ్య, విజయనగర వగైరా) ప్రాచీన, మధ్యయుగపు టెర్రకొట్టాస్, శిలా, తామ్రశాసనములు, చెక్కడపు పనులుగల యిటుకలు, పెట్టకుండ శకలములు వగైరా.

(2) పర్షనిత్రములు:—సూక్ష్మంగా సున్నితమైన కాలంనాటివి, ప్రాచీన రాజస్థానీ,మొఘలీ పెర్షియ, దక్కన్, తంజావూరు మరి యితర దక్షిణ ప్రాంత నాగరికతలకుసంబంధించినవి —పురాతన —భూర్జపత్రములపైన, కాగితములపైన చేతి వ్రాసిన కళ.

(3) దారుకళాకండములు :— వల్లకీలు, హవుదస్ (Howdhas) దేవాలయము లకుచెందిన దారు శిల్పములు (వాహనములు,రథములతోసహా) చారిత్రాత్మకమైన సంగీత వాద్య పరికరములు, మానవ ఆకృతులు వగైరా

(4) దేవాలయములో ప్రేలాడదీయు కళాఖండము ౨, కళాత్మకమైన లోహపాత్రలు, గృహోపకరణములు, దంతపు చెక్కడములు, చారిత్రాత్మకమైన ఆయుధములు, కవచములు వగైరా.

(5) నిత్యవస్త్రాభరణములు, ఆభరణములు

ప్రత్యేక ప్రాముఖ్యముగల వస్త్రములు మినహా యితర వస్త్ర సంబంధమైన వానిని ప్రస్తుతం కొనుగోలు చేయరు.

పై అంశములకు సంబంధించిన కళాఖండములను విక్రయించుటకు సంసిద్ధులు తెలుపగల వ్యక్తులు సెక్రటరీ, ఆర్ట్‌సర్చేస్‌కమిటీ, నేషనల్ మ్యూజియం, న్యూఢిల్లీ వారికి, తమ వద్దగల వస్తువుల పూర్తి వివరములుగల జాబితాను పేర్కొంటూ, ఒక్కొక్క అంశానికు అవోదించగల కనీస ధరను తెలియచ్చుతూ 3 జనవరి 1970 లోగా వ్రాయవచ్చును. ఆయా అంశములలో తమ వద్దనున్న వస్తువులు హెచ్చుప్రధానమైనవనీ, సామాన్యముగా లభించునటువంటివనీగా తమ దృష్టిలో వుంచుకొనవలెను. 3 జనవరి 1970 తేదీ తర్వాత వచ్చే అభ్యర్థనను ఈ సమావేశపు అజండాలో చేర్చరు.

ఇతర అంశములకుచెంది, అత్యంత ప్రధానమైన, అలభ్యమైన, తమకుతామే సాటియైన కళాఖండములు కూడా కొనుగోలు చేయుటకు కమిటీ పరిశీలించగలదు.

అమ్మకమునకు యివ్వజూపు కళా ఖండములను గవర్నమెంటు మ్యూజియం, మద్రాసునకు, కమిటీ పరిశీలనార్థము సమావేశపు తేదీలో స్వంతదారులు స్వయంగా తీసుకొని రావలసినదిగా కోరబడుచున్నారు. ముందుగా అభ్యర్థనపై తగిన అనుమతి పొందకుండాపోస్టుద్వారా పంపే వస్తువులను, అవియాడకవే స్వంతదారుబాధ్యతపై, ఖర్చు లపై త్రిప్పిపంపివేయడమగును. సాధారణంగా పోస్టులో పంపే వస్తువులను పరిశీలించరు.

davp 69/440

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

పాటు హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం 6/69

"లోవా గార్డెన్ వద్ద లోడింగ్ జెట్టీ మరియు ఇతర పనుల నిర్మాణము" నకు గాను సుస్థిరమైన, ఆనుభవము గలిగి, అవసరమైన ఎక్విప్‌మెంటు వున్న కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములోనూ మరియు రెండు పర్టిపై చేయబడిన ట్రేసింగ్‌లోనూ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లకు అనుగుణమైన నమూనా పరము ఈ క్రింద ఇవ్వబడినది :

1. పని పేరు. .... "లోవా గార్డెన్ వద్ద లోడింగ్‌జెట్టీ మరియు ఇతర పనుల నిర్మాణము"
2. ప్రదేశము .... విశాఖపట్నం ఇన్నర్ హార్బర్‌కు ఎంట్రెన్సు ఛానల్ యొక్క దక్షిణపు ఒడ్డు సమీపమున.
3. పనియొక్క అంచనా విలువ .... రు. 32.42 లక్షలు.
4. ధరావతు డిపాజిటు .... రు. 20,000 లను లోబింగా పై వాని అసిస్టెంట్ ఎడ్మినిస్ట్రేటర్ అండ్
5. పని ప్రారంభించగల తేది. ..
6. పని పూర్తి చేయవలసిన కాలము ..
7. టెండరు డాకుమెంట్ల అమ్మకము ..
8. టెండర్లు స్వీకరించు ఆఖరు తేది.
9. టెండర్లు తెరువబడు తేది.
10. టెండరు డాకుమెంట్ల ఖరీదు. .... సెట్టు ఒకటికి రు. 15 వంతు పై వాని యస్ అడ్మినిస్ట్రేటర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి చెల్లించి, కొనుగోలు చేసిన టెండరు ఫారమును పై వారి వద్ద అందుకున్నవారు అదనపు రు. 2 లను చెల్లించవలెను.
11. అవుటర్ హార్బరుయొక్క నిర్మాణము [illegible] పూర్తిచేయవలసియున్నది [illegible] ఈ పని [illegible] పూర్తి చేయు [illegible] కాపున ఈ పనిని త్వరిత కాలంలో పూర్తి చేయు [illegible] కలిగియుండి, సుస్థిరుడుగా అనుభవమున్న కంట్రాక్టర్లయొక్క టెండర్లను మాత్రమే పరిశీలించెదరు.

గురుచరణ్ సింగ్,
చీఫ్ ఇంజినీర్ (హార్బర్)

మిషనరీ అమ్మకము

మోడీ మిషనులు మొదట యేమీ చెల్లించకుండా,(స్వాక్షరీ ధరలకే) ఏడు యేండ్ల కాలం నెలవారి/మూడు నెలలు/ఆరు నెలలు/యేడాది వాయిదాల పద్ధతిన చెల్లించేట్లుగా, స్థిరాస్తి సెక్యూరిటీలు లేకుండా బ్యాంకురేటు వడ్డీకి స్వంతపూచీలు లేకుండా వడ్డీలేకనే వంపిణీనూ చెల్లించేపద్ధతినను, మరియు 25%, 35%, 50% మొదట చెల్లించే బార్డర్ విధానంలోను,ఇంకా అనేక వాయిదాల చెల్లింపు పథకముల (పకారమునూ-లేఖలు, వెల్డింగ్ (బాను)పార్టర్లు, డ్రిల్లింగ్, గ్రైండర్లు, పంటింగ్, కటింగు, బాండ్‌సా, వగైరా లన్నియు పొందవచ్చు. ఇవి శీఘ్రమైనవి అతి సరసమైనవి!!! దక్షిణ ఇండియాలో నేకొలదియంత్రాల యేండ్ల తరబడిగా పని చేస్తున్నాయి!!! 5 యేండ్ల గ్యారంటీ. యంత్రాలు పని చేసే విధానం ఆచితంగా ప్రదర్శిస్తాము. వెంటనే డిటైల్ MODI AGENCY,28/A/2, Post office Street, Madras—1.

తిరుమలతిరుపతి దేవస్థానములు

టూరిస్టుపోర్టు శాఖ, తిరుపతి.

వేలము నోటీసు

తిరుపతి, కపిలతీర్థం రోడ్డు నందున్న టి. టి. డి. ట్రావెల్స్‌పోర్టు వర్క్‌షాపు ఆవరణమునందు తేదీ 2—1—70 ఉ. 10 గంటలకు లేండు మరియు బెంజి బస్సులు, డాడ్జి లారీలు, అంబాసిడర్ కార్లు, ఫ్లీట్ వ్యానులు మరియు ఫ్రిజ్ జీపులు విక్రయ మునకై బహిరంగ వేలము నడుపబడును.

ఈబండ్లు టి. టి. డి. ట్రావెల్స్‌పోర్టు వర్క్‌షాపు ఆవరణమునందు (కపిలతీర్థం రోడ్, తిరుపతి) తేదీ 31—12—69 నుండి 1—1—70 వరకు ఉ. 10 గంటల మొదలు సా. 5 గంటల వరకు తనిఖీకి ఉంచబడును.

వేలము వివరములు మరియు ఇతర వివరములను జనరల్ మేనేజర్, టి. టి. డి. ట్రావెల్స్‌పోర్టు, తిరుపతి వారి నుండి పొందవచ్చును. ఎం. చంద్రమౌళి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ

టెండరు నోటీసు

దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు సంబంధించిన ఈ దిగువ నుదహరించబడిన పనికి, సీలువేసిన టెండర్లు, పవరు కెనాలు సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీయరు (సీలేరు పోస్టు) వారికి, దిగువ నుదహరించిన తేదీలలోగా, పంపగోరడమైనది.

1. పని వివరములు : దిగువ సీలేరు [illegible] పవరు కెనాలు సర్కిలు ఆఫీసుకు, స్టేజ్ నరీ సామానులు నష్టలు చేయుట.
2. కంట్రాక్టు మొత్తం : రూ. 18,000
3. ధరావతు మొత్తం : రూ.4వేల/—
4. పని పూర్తి చేయు కాలము : ఒక నెల
5. టెండరు షెడ్యూల్సు ఖరీదు : రు 5—15
6. టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేది: 10—1—1970.
7. టెండరు షెడ్యూల్సు విడుదల చేయు తేదీలు: 5—1—1970 నుండి 12—1—1970 వరకు.
8. టెండరు తీసుకొను ఆఖరు తేది : 20—1—1970.

తేదీ సా. 5—00 గంటలకు పోజరైన టెండరర్ల ఎదుట టెండరు కమిటీ తెరువబడును.

10. టెండరు డాకుమెంట్ల ఖరీదు. .... సెట్టు ఒకటికి రు. 15 వంతు పై వాని యస్ అడ్మినిస్ట్రేటర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి చెల్లించి, కొనుగోలు చేసిన టెండరు ఫారమును పై వారి వద్ద అందుకున్నవారు అదనపు రు. 2 లను చెల్లించవలెను.
11. అవుటర్ హార్బరుయొక్క నిర్మాణము [illegible] పూర్తిచేయవలసియున్నది [illegible] ఈ పని [illegible] పూర్తి చేయు [illegible] కాపున ఈ పనిని త్వరిత కాలంలో పూర్తి చేయు [illegible] కలిగియుండి, సుస్థిరుడుగా అనుభవమున్న కంట్రాక్టర్లయొక్క టెండర్లను మాత్రమే పరిశీలించెదరు.

davp 69/440

పుణ్యగిరిక్షేత్రఆలయ సింహద్వారం

పి. వి. జి. రాజుచే ఆవిష్కరణ

విజయనగరం, డిసెంబరు 19 : శృంగవరపుకోటలో వెలసిన సింహాద్రి సింహద్వారాన్ని శ్రీ పి. వి. జి. రాజు ఆవిష్కరించారు. సింహద్వార నిర్మాణం అడారి రామస్వామి దంపతులచే అరువేల రూపాయల వ్యయంతో నిర్మించబడింది.

మానేజింగ్ ట్రస్టీ శ్రీ చింతల సత్యనారాయణ శ్రీరాజుకు వినతిపత్రం సమర్పించారు. యాత్రికులకు వసతి సౌకర్యములు కలుగచేయవలసిన అవసరాన్ని వివరించారు.

యాత్రికుల వసతికోసం మానాసాన్‌నుండి ఎనిమిది ఎకరముల భూమిని మంజూరు చేయించవలసిందిగా ధర్మకర్తలసంఘం సభ్యులయిన శ్రీముక్కా రంగారావు కోరారు.

సభకు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ పి.వి.జి. రాజు ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

మేనేజింగ్ ట్రస్టీ వందనసమర్పణగావించారు. (స్వ. వి.)

కానరబాద నారాయణస్వామి మృతి

రాజమండ్రి, డిశంబరు 19: శ్రీ కానరబాద నారాయణస్వామి మెడదులో రక్తనాళాలు తెగినందున మృతిచెందారు. ఈయన వయస్సు 76 సంవత్సరాలు. ఉభయ గోదావరి జిల్లాలలో భీమా అభివృద్ధికి ఈయన చాలా కృషి చేశారు. ఈయనకు భార్య, అయిదుగురు కుమారులు, ఒక కుమార్తె, నలుగురు సోదరులు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు.

చెనేత కార్మిక కాలనీ

రెండవబ్లాకు ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 19 : రాజమండ్రి నేతన్న కాలనీ సహకార గృహనిర్మాణ సంస్థ రెండవ విభాగమునకు, మొన్న సాయంత్రము 4 గంటలకు, నగరపాలకాధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను,ఆంధ్రప్రదేశ్ ధర్మదాయ శాఖామాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రారంభోత్సవం జరిపారు. ఆ సహకార సంస్థ కార్యాలయ భవనమునకు కూడా వారే ప్రారంభోత్సవంచేశారు.

అచ్చట ఆ సహకార సంస్థ యోజనామాన్యమున నిర్వహించబడుచున్న శ్రీ నాగరాజ జూనియర్ బేసిక్ స్కూలు భవనమునకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. వెంకట్రామారావు ప్రారంభోత్సవం జరిపారు.

ఆ సహకార సంస్థ అధ్యక్షులు శ్రీ పేమన సూర్యారావు స్వాగతం చెప్పి సంస్థ నిర్వహణ కార్యకలాపాలూ అభివృద్ధి గురించి వివరించి సంస్థ పూర్వాధ్యక్షులూ స్థాపకులూ అయిన శ్రీ ఆళ్ళనాగరాజుకు కృతజ్ఞత తెల్పారు.

సర్వశ్రీ వాక అప్పులస్వామి (వ.కాం., అధ్యక్షులు), సభాధ్యక్షులు పోతుల వీరభద్రరావు, వాణిజ్యసంఘపు అధ్యక్షులు ఆనాల వెంకటప్పారావు, పోతాబత్తుల వెంకట్రావు, శాసన సభ్యుడు కాండ్రు వీరన్న, క్రొవ్విడి బలిరాజు, కొత్త సూర్యనారాయణ మేడూరి సత్యనారాయణ ప్రభృతులు ఈ సహకార సంస్థ గృహ నిర్మాణాల అభివృద్ధి తెట్లు తోడ్పడుతూ వున్నదీ వివరించి విజయవంతంగా సంస్థ నిర్వహిస్తూ వున్న పాలక మండలి సభ్యులనందించారు.

పాటశాల సిబ్బందికీ, సంస్థ సిబ్బందికీ శ్రీ దువ్వూరి రామకృష్ణరావుచే నూతన వస్త్ర బహూకరణ జరిగించారు.

కావలెను

మెట్రికులేషనులోపు, తప్పిన18—35వయస్సు వారు రు.120, రు.140, రు. 160 పై 8 కేంద్రాల్లో ఏజంట్లుగా కావాలి. దరఖాస్తులో అడ్రస్ వ్రాసిన 20 పైసల కవరు వాణిజ్యప్రభ,గుంటూరు—1కు 31-12-69 న,లోగానింపవంపాలిచ్చబడేవారికివార్తీలివ్వబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

విమ్‌కో[WIMCO]అగ్గిపెట్టె పైజలో. 2 కోట్లు అగ్గిపెట్టె లేబిల్స్ [తెలుగులో 1 కోటి, ఉర్దులో 50 లక్షలు, ఇంగ్లీషులో 50 లక్షలు] ప్రింటు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. లేబిల్ మీద మధ్యలో రెండు యువ ప్రాయము వారి తలలు, మరియు తలక్రిందులైన ఎర్రని త్రికోణము, నినాదములు [Slogans] క్రింద తెలిపిన విధముగా పైన ఒక వాక్యము, క్రింద ఒక వాక్యము ఉండును. లేబిల్ పైజ 5.07cm × 3.8cm.

ఇంగ్లీషు:—Next Child not now After three never

తెలుగు:— ఇంకో బిడ్డకు కాదిది సమయం. ముగ్గురి తర్వాత ఎందుకు భారం.

ఉర్దు :— అగ్‌లా బచ్చా అభీ నహీ తీన్‌కే బాద్ కభీ నహీ

రంగునమూనా: సమపురంగులబ్యాక్‌గ్రౌండ్ అక్షరాలు, తలలు నలుపురంగు. తక్రిందుల త్రిభుజం ఎరుపురంగు [డిజైను యీ ఆఫీసు నుండి అభ్యర్థనపై పొందవచ్చును.]

విజయము పొందిన టెండరరు, స్టేట్ ట్రాయింగులను ఆమోదించిన తేదీనుండి ఒక నెలలోగా లేబిల్సును దెలివరి యివ్వవలెను. పని ప్రారంభించుటకు పూర్వము, స్టేట్ ట్రాయింగులు స్టేట్ ఫ్యామిలి ప్లానింగ్ బ్యూరో వారి ఆమోదం పొందియుండవలెను.

సీలువేసిన టెండర్లను, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ [ఎఫ్ పి & ఎం.సి.హెచ్], స్టేట్ ఫ్యామిలి ప్లానింగ్ బ్యూరో,బర్‌కట్‌పుర, హైదరాబాద్ వారికి, 31—12—69 తేదిన లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అదే దినం ఉదయం 10—30 గంటలకు అడిషనల్ డైరెక్టర్ వారి ఆఫీసులో తెరువబడును.

ఎట్టి కారణాలు తెలుపకనే యే టెండరును గాని అంగీకరించు లేక నిరాకరించు అధికారము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్‌వారు రిజర్వు చేసికొనియున్నారు.

ప్రతి టెండరరు రు. 500/— ఎర్నెస్టు మని డిపాజిట్టు క్రింద అకౌంట్సు ఆఫీసర్, స్టేట్ ఫ్యామిలి ప్లానింగ్ బ్యూరో, బర్‌కట్‌పుర,హైదరాబాద్ వారిపేరువ చెల్లించవలెను.

విజయం పొందిన టెండరరు పని ఆర్డర్ పూర్తి విలువలో 10% సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద చెల్లించవలెను. పని ప్రారంభించుటకు ముందు కాంట్రాక్టుకూడ వ్రాసియివ్వవలెను.

పన్నులు [యేవైనాయుంటే] మరియు రవాణా చార్జీలు అదనముగా తెలువవలెను.

లేబిల్సును హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ వద్ద క్రింది సంతకము చేసినవారికి, దెలివరీ యివ్వబడును. ఏర్పాటు చేయవలెను.

అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్,
[ఎఫ్ పి & ఎంసిహెచ్] హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

మూడు భాషలలో అనగా ఇంగ్లీషు, తెలుగు, మరియు ఉర్దు భాషలలో కుటుంబ నియంత్రణ నినాదాలు ప్రింటుచేసిన బెలూనులు నష్టలు చేయుటకు సీలు మేసిన టెండర్లు కోరబడుచున్నవి. [నినాదాల వివరములు స్టేట్ ఫామిలి ప్లానింగ్ బ్యూరో వద్ద లభించును.] ప్రతి టెండరులోపాటు నష్టలు చేయదలచిన బెలూనుల నమూనాలు కూడ పంపవలెను. బెలూనులో గాలి నింపినప్పుడు 20" లేక 50.8 సెం. మీ. నిడివి, మరియు మధ్యలో 12" లేక 30.48 సెం. మీ. వెడల్పు ఉండవలెను.

ఆర్డరు అందిన ఒక పక్షం రోజులలో బెలూన్లను నష్టలు చేయవలెను. బెలూనులలో లోపములు కన్పించిన యెడల ఆర్డరును రద్దు చేస్తూ, పూర్తి బాకీను గానీలేక పాక్షికముగా గాని నిరాకరించు అధికారమును స్టేట్ ఫామిలి ప్లానింగ్ బ్యూరోవారు రిజర్వు చేసికొని యున్నారు.

సీలువేయబడిన టెండర్లను, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, [ఎఫ్ పి & ఎం సి హెచ్], స్టేట్ ఫ్యామిలీ ప్లానింగ్ బ్యూరో, బర్‌కట్‌పుర, హైదరాబాద్ వారికి 31—12—69తేదిన గాని లేక అంతకు ముందుగా గాని చేరునట్లు పంపవలెను. టెండర్లు అదేదినం సా. 4 గంటలకు అడిషనల్ డైరెక్టర్ వారి ఆఫీసులో తెరువబడును.

ఎట్టి కారణములు తెలుపక, యే టెండరునైనా అంగీకరించు లేక నిరాకరించు అధికారమును డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్‌వారు రిజర్వు చేసికొనియున్నారు.

ప్రతి టెండరరు రు. 300/—ఎర్నెస్టు మని డిపాజిట్టు క్రింద అకౌంట్సు ఆఫీసర్, స్టేట్ ఫామిలి ప్లానింగ్ బ్యూరో, బర్‌కెట్‌పుర,హైదరాబాద్ వారిపేరున చెల్లించవలెను.

విజయము పొందిన టెండరరు మొత్తం పని విలువలో 10% సెక్యూరిటీ డిపాజిట్ క్రింద చెల్లించవలెను. పని ప్రారంభించుటకు పూర్వము ఒక కాంట్రాక్టుకూడ వ్రాసియివ్వవలెను. హైదరాబాద్ బర్కెట్‌పుర్‌లోని శాఖ ఆఫీసులో బెలూన్లను దెలివరి యివ్వవలెను.

పన్నులు [యేవైనా యుంటే] మరియు రవాణా చార్జీలు విడిగా తెలువవలెను.

అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్,
[ఎఫ్ పి & ఎంసిహెచ్]
9—12—69.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 25/69 కు సవరణ

[illegible] పెట్టెను మీద హానన్‌పర్తి రోడ్ మరియు జమ్మికుంటస్టేషన్ల మధ్య కి. మీ. 349/5—6 వద్ద రెండవ వంతెన నెం. 28 (4 × 12.2M)40'—0")గర్డర్ నిర్మాణము.—వెల్ ఫౌండేషన్ మరియు పిర్ స్ట్రక్చర్.

టెండర్లు స్వీకరించు గడువు తేది 27—12—1969 మ. 3 గంటలవరకు పొడిగించబడినది. టెండరు ఫారములు ఖరీదుకు రు. 10—00లు చెల్లించి తేది 26—12—69 మ. 3 గంటలవరకు స్వయంగానైనా, రు: 12—00లు చెల్లించి 20-12-69 మధ్యాహ్నం 3 గంటల వరకు పోస్టుద్వారానైనా పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు. టెండర్లు 27—12—69 తేదీన సా: 3—30 గంటలకు తెరువబడును.

చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్)
[illegible] రైల్వే [illegible]

చేనేత కార్మిక కాలనీ

రెండవబ్లాకు ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 19 : రాజమండ్రి నేతన్న కాలనీ సహకార గృహనిర్మాణ సంస్థ రెండవ విభాగమునకు, మొన్న సాయంత్రము 4 గంటలకు, నగరపాలకాధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను,ఆంధ్రప్రదేశ్ ధర్మదాయ శాఖామాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రారంభోత్సవం జరిపారు. ఆ సహకార సంస్థ కార్యాలయ భవనమునకు కూడా వారే ప్రారంభోత్సవంచేశారు.

అచ్చట ఆ సహకార సంస్థ యోజనామాన్యమున నిర్వహించబడుచున్న శ్రీ నాగరాజ జూనియర్ బేసిక్ స్కూలు భవనమునకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. వెంకట్రామారావు ప్రారంభోత్సవం జరిపారు.

ఆ సహకార సంస్థ అధ్యక్షులు శ్రీ పేమన సూర్యారావు స్వాగతం చెప్పి సంస్థ నిర్వహణ కార్యకలాపాలూ అభివృద్ధి గురించి వివరించి సంస్థ పూర్వాధ్యక్షులూ స్థాపకులూ అయిన శ్రీ ఆళ్ళనాగరాజుకు కృతజ్ఞత తెల్పారు.

సర్వశ్రీ వాక అప్పులస్వామి (వ.కాం., అధ్యక్షులు), సభాధ్యక్షులు పోతుల వీరభద్రరావు, వాణిజ్యసంఘపు అధ్యక్షులు ఆనాల వెంకటప్పారావు, పోతాబత్తుల వెంకట్రావు, శాసన సభ్యుడు కాండ్రు వీరన్న, క్రొవ్విడి బలిరాజు, కొత్త సూర్యనారాయణ మేడూరి సత్యనారాయణ ప్రభృతులు ఈ సహకార సంస్థ గృహ నిర్మాణాల అభివృద్ధి తెట్లు తోడ్పడుతూ వున్నదీ వివరించి విజయవంతంగా సంస్థ నిర్వహిస్తూ వున్న పాలక మండలి సభ్యులనందించారు.

పాటశాల సిబ్బందికీ, సంస్థ సిబ్బందికీ శ్రీ దువ్వూరి రామకృష్ణరావుచే నూతన వస్త్ర బహూకరణ జరిగించారు.

నానుడు వానవల్ల

ప్రజల కడగండ్లు

రాజోలు ప్రాంత స్థితి

రాజోలు, డిశంబరు 19 : ఈ నెల 10వ తేదీనుంచి విడవకుండా కురియుచున్న వర్షముల మూలంగా ఒక్కధాన్యపు గింజకూడా రైతుకి దక్కనేరదని, అనేక వేల ఎకరాలు పనిమీద లేని మునిగి కుళ్లిపోవుచున్నదని, కోయని చేలో గింజ కుణికిపోయి రాలిపోవునని, గడ్డి కుళ్లిపోయి ఒక్కగింజకూడా చేతికి అందదని రైతాంగము హృదయ విదారకముగా బాధపడుచున్నారు. వోకాటిలోతున నీరుగల పరిసరాలలో చల్లిన జనుము, పెసర, మినుము వగైరా పైరునష్టము నాశనమై పోయి ఇటు మినిసి గ్రాసము, అటు పశుగ్రాసం సర్వనాశనమై పోయినదని రైతులు వాపోవుచున్నారు.

గాలివాన నష్టమును తట్టుకొని కొంత వరకూ మిగిలిన పరిచేలలోని నష్టము ఏ కొద్దియైనా దక్కగలదని ఆశించిన రైతు ఆశ నిరాశయై నవంబరు 20 లగాయతు 5 రోజులపాటు కురిసిన అధిక వర్షము, తదుపరి డిసెంబరు 10 లగాయతు ప్రారంభించిన ఈ యేడతెరిపిలేని వానలు సమూలముగా పరిపంటను సర్వనాశనము చేసినది. ధాన్యాగారమని పేరొందిన ఉభయగోదావరి జిల్లాల ప్రజలు ధాన్యగింజల కోసం అలమటించవలసి వచ్చును. గాలివానకు నాశనమైన ఇళ్లు ఇంకనూ బాగుచేసికొనకుండగనే వెంటనే విడువకుండా వర్షములు కురియుటతో ప్రతి ఇల్లూ వర్షమయమై ప్రజానీకము బాధపడుచున్నారు. పశువుల శాలలు కూడా బాగుచేసికొని అవకాశము లేనందున పశువులు కూడా ఇవకకొట్టి దెబ్బ తినియున్నవి.

నర్సాపురం తాలూకాలో

పంటల నష్టం

నరసాపురం, డిశంబరు [illegible] విపరీత వర్షాలవల్ల, గాలివాన [illegible] మిగిలిన పంటలు పూర్తిగా పోయాయి. ఈ తాలూకాలో వేలాది ఎకరాలు కోతకోయబడి పనిమీద వుండగ మరల వర్షాలు ప్రారంభించాయి. చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతిరైతు నష్టపోయాడు. ఒక అడుగు నుండి మూడు అడుగులు వరుకు కోతకోసిన చెంపై నీరువుర్రు పిర్కా తుందుర్రు, కంసాలిచేతపుడి, కొప్పుర్రు మళ్లపురి మొదలయిన గ్రామాల్లో : రిచెంపై ప్రవహిస్తూ నీటి తాకిడికి కోసిన పరికంకులు ఒకచోట్లో నుండి మరొకచోటికి నిరాటంకంగా వెళ్లిపోతున్నాయి. ఈ సంవత్సరం ఈ ప్రాంతాల ప్రజలకు తిండి గింజలు కాని, పశుగ్రాసం కాని లేని దుస్థితి ఏర్పడింది.

నరసాపురం పట్టణంలో గాలివానవలన పడిపోయిన పూరిళ్లు మరల నిర్మించుకొనే అవకాశం లభించేవరికి మరల వర్షాలు వచ్చి దెబ్బ తీశాయి. ఈ విపరీత వర్షాలకు తోడు పట్టణంలో అంటు వ్యాధులు వ్యాపిస్తూ సూచనలు కన్పడుతూన్నవి. ప్రజలు [illegible] తెచ్చుకున్నారు. పురపాలక ఆరోగ్య సిబ్బంది అంటు వ్యాధులు పోకకుండా అవసరమైన జాగ్రత్తలు తీసికుంటున్నారు.

తినే పరిస్థితిలో ఉన్నవి.

లోగడ అనేక గాలివానలువట్టి నప్పటికీ, ఈ దుర్భర పరిస్థితి మునుపెన్నడూ సంభవించలేదని వృద్ధులైన తాంగము చెప్పుచున్నారు.

ఈ అధిక వర్షములకు మొన్నటి గాలివానకు పూపివేయబడిన కొబ్బరి చెట్లు [illegible] కొన్ని ఇప్పుడు పడిపోవుట సంభవించుచున్నది.

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం: 31

ఈ క్రింద తెలిపిన పనులకు విడివిడిగా సీలువేయబడిన టెండర్లు 17—1—1970 తేది సా॥ 3 గంటలవరకు అందుకొనబడి అదేదినము సా॥ 3—30 గంటలకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	మొదటి విలువ
		రూ.
1.	ఆరక్కోణం సెక్షన్ —ఆరక్కోణం—వగిరి స్టేషన్‌లమధ్య కి.మీ. 72/0 నుండి 94/0 వరకు మామూలుగా ఏర్పడు కంకర కొరతను భర్తీ చేయుటకు 40 ఎం.ఎం. సైజు గ్రానైట్ రాతి కంకర రైల్వే లైన్ వెంబడి నష్టలు చేయుట.	2,30,000/-
2.	—డిటో— —డిటో— సాన్‌పాడి మరియు తడుకుస్టేషనుల మధ్య కి.మీ. 94/0 నుండి 112/0 వరకు.	2,48,000/-
3.	రేణిగుంట సెక్షన్ — పుత్తూరు మరియు పూడిస్టేషనుల మధ్య కి.మీ. 112/0 నుండి 124/0వరకు రైల్వేలైను వెంబడి 40 ఎం.ఎం. గ్రానైట్ రాతి కంకర నష్టలియుట	2,52,000/-
4.	—డిటో— —డిటో— తడుకు మరియు రేణిగుంట స్టేషనుల మధ్య కి.మీ. 124/0 నుండి 134/0 వరకు.	2,10,000/-

టెండరు ఫారం ఖరీదు (తిరుగు జమరాదు) క్రింద ఒక్కొక్కటికి రు. 10/- (పది రూపాయలు మాత్రం) లను డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వేమీది యే స్టేషన్‌మాస్టర్‌నకుగాని చెల్లించి పొందిన రశీదుతో టెండరు ఫారములు నష్టలై వంపబడు దరఖాస్తులకు జతపరి పంపవలెను.

టెండరుఫారములు 16—1—1970తేదిన మ॥12గంటలవరకే జారీచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు [వర్క్స్]
గుంతకల్లు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 51

Applications are invited for undermentioned posts. Age as on 1.1.70 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 19th January, 1970 (2nd February, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. No. 1 permanent. One post at S. No. 10 permanent but appointment to be made on temporary basis.

చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యతగల ప్రణాళిక అమలు

మొరార్జీ ప్రకటన: ప్రజలకు కనీస జీవన ప్రమాణ సాధనకు ఏకైక మార్గమని వివరణ

కాంగ్రెస్ నగర్, డిసెంబరు 19 :

1975-76 సంవత్సరానికి ప్రజలకు కనీస జీవనస్థాయి కలుగజేయాలన్న కాంగ్రెసు లక్ష్యం నిర్దిష్టంగా అందుకోవటానికి చిన్నతరహా పరిశ్రమలకు, కుటీరపరిశ్రమలకు ప్రాధాన్యతను కలుగజేసే ప్రణాళికను అమలుజేయాలని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇచ్చట ప్రకటించారు.

కాంగ్రెసు మహాసభ్యులలో ఏర్పాటు చేయబడిన జాతీయ పరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రధాన అతిథిగా ప్రసంగించిన శ్రీదేశాయ్ పై ప్రకటన చేశారు. చిన్నతరహా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రణాళిక విధానాన్ని మార్చాలని కూడా ఆయన కోరారు.

దేశ ఆర్థిక రంగాన్ని పటిష్టం చేయటానికి పెద్ద పరిశ్రమల అవసరం ఉన్నదనీ, అయితే మేము పరిశ్రమలు, కుటీర పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని శ్రీ దేశాయ్ వివరించారు.

ఈ 22 సంవత్సరాల కాలంలో సాధించిన ఆర్థిక ప్రగతి అనుకున్న దానికంటే చాలా తక్కువ అని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి విమర్శించారు.

బాబర్ వంటి విధ్వంసక కార్యకలాపాలకు మారుగా "ఎక్కువగా పని చేయండి" వంటి విధానాలకు ప్రాధాన్యత ఉండాలి. అప్పుడే ప్రగతి సాధ్యపడుతుంది. అని శ్రీ దేశాయ్ అన్నారు.

గుజరాత్‌లోని ప్రముఖ సాంఘిక సేవకుడు శ్రీ రవిశంకర్ వ్యాస్ ఒక దీపం వెలిగించటం ద్వారా ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

నాలుగు వందల చదరపు అడుగుల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో గుజరాత్ గ్రామీణ పరిశ్రమలను వివరించే శాలలు గలవు. గుజరాత్‌లో పారిశ్రామిక వ్యవసాయ విద్యా రంగంలో సాధించిన ప్రగతిని వివరించే శాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కాంగ్రెస్‌లో చీలిక బాధ్యత ప్రధానిదే

కాంగ్రెసు రెండుగా చీలి పోవడానికి ప్రధాని శ్రీమతి గాంధీయే పూర్తి కారకురాలని శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో విమర్శించారు.

ఈ విషయాన్ని చరిత్రకారులు ఎప్పుడూ మరిచిపోరు. 85 సంవత్సరాల చరిత్ర కల కాంగ్రెసు చీలి పోతుందని ఎవరూ ఊహించి వుండరు. జరిగిందేదో జరిగి పోయింది. ఇక దానిని గురించి వివాదపడి లాభం లేదు అని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

గుప్తా స్థానే కొత్త నాయకుని ఎన్నిక

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : శ్రీ ఎ. బి. గుప్తా స్థానే కొత్త నాయకుని ఎన్నికకు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభా పార్టీకి అనుమతి ఇవ్వటానికి కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. బోర్డు సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఫిబ్రవరి 11వ తేదీన శాసనసభ సమావేశం జరుగుతుంది.

పార్లమెంటరీ బోర్డు సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి, రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్ రాం, డా. శంకర్ దయాల్ శర్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో గుప్తాస్థానాన్ని నిర్వహిస్తున్నందుకు శ్రీ ఫక్రుద్దీన్ సమావేశానికి హాజరు కాలేదు.

కొత్త కాంగ్రెసు కార్యవర్గం శనివారం వాడు యువుల సమావేశం జరుపుతుంది. ఈసమావేశం బహుశా ఆదివారం కూడా కొనసాగుతుంది.

అధికార్ల భార్యలకు దౌత్యకార్యాలయాలలో ఉద్యోగాలు

వాంఛనీయంకాదని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : ప్రభుత్వాధికారుల భార్యలు విదేశీ దౌత్య కార్యాలయాలలో పని చేయడం వాంఛనీయం కాదని అభిప్రాయాన్ని దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. శుక్లా నిన్న వ్యక్తం చేశారు.

కీలక మయిన వ్యవహారాలను చూసే అధికారుల కుటుంబ సభ్యులు విదేశీ దౌత్య కార్యాలయాలలో చేరడానికి అనుమతించ రాదన్నది ప్రభుత్వ నిబంధనని ఆయన చెప్పారు.

విదేశీ రాయబారాలలో పని చేస్తున్న ప్రభుత్వాధికారుల భార్యల విషయానికి శ్రీ శుక్లా రాజ్యసభలో ఒక ప్రకటన చేశారు.

9 మంది అధికారుల భార్యలు భారత్‌లోని విదేశీ దౌత్య కార్యాలయాలలో పనిచేస్తున్నారని, ఇద్దరు అమెరికా రాయబార కార్యాలయంలోనూ, ఒకరు అమెరికా సహాయ సంస్థ కార్యాలయంలోనూ, రష్యా, ఘనా, అల్జీరియా, నెదర్లాండ్స్, బ్రిటన్, కెనడా దౌత్య కార్యాలయాలలో ఒక్కొక్కరూ పని చేస్తున్నారని ఆయన వివరించారు.

ఎగుమతుల ఎగిశేలను మండలి మూడునెలల సమావేశం న్యూఢిల్లీలో ఈనెల 16 వ తేదీన శ్రీ పి. ఎ. నారియల్‌వాలా అధ్యక్షతన జరిగింది.

బొంబాయిలో ఆరు చోట్ల ఆహ్వాన కేంద్రాలు

కొత్త కాంగ్రెస్ మహాసభ సందర్భంగా ఏర్పాటు

బొంబాయి, డిసెంబరు 19: ఇక్కడకు వచ్చే కొత్త కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులకు సౌకర్యకర్తలకు సాయపడడం కోసం డిసెంబర్ 25 నుంచి బొంబాయిలో ఆరు చోట్ల ఆహ్వాన కేంద్రాలు పని చేస్తాయని, మహారాష్ట్ర ప్రజా సంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎం. నాంజోసి నిన్నిక్కడ పత్రికల వారికి తెలియజేశారు.

శాంతాక్రజ్ విమానాశ్రయం, విక్టోరియా టెర్మినస్, దాదర్‌రైల్వే స్టేషన్ వంటి చోట్ల ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. అక్కడ దిగే ప్రతినిధులకు, కార్యకర్తలను వారివారి విశ్రాంతి కేంద్రాలకు చేరుస్తారు. ప్రతి కేంద్రంలో 50 మంది కాంగ్రెస్ వాలంటీర్లు పని చేస్తారు.

ఒరిస్సా నుంచి 500 మంది ప్రతినిధులు కార్యకర్తలు బొంబాయికు వస్తున్నట్లు, గోవా నుంచి 20–24 మంది ప్రతినిధులు 250మంది కార్యకర్తలు వస్తున్నట్లు అక్కడ నుంచి సమాచారం అందినదని ఆయన చెప్పారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసుకు చెందిన 50మంది సభ్యులు ఈ మహాసభలకు హాజరు కాగలరని ఆనుకోవటమైనదన్నారు.

—o:o—

హైదరాబాదు, డిసెంబరు 19 : మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. చెంచురామయ్య కొత్త కాంగ్రెస్ మహాసభలలో పాల్గొనే నిమిత్తం డిసెంబరు 25వ తేదీన బొంబాయి వెడతారు.

కాంగ్రెస్ మహాసభలో పార్టీ పతాకం వాడితే నష్టం లేదు

నిజలింగప్ప సభ్యులపై దావాలో అలహాబాద్ మున్సిఫ్ అభిప్రాయం

అలహాబాద్, డిసెంబరు 19 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, విభక్త కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, కామరాజ్, మొరార్జీదేశాయ్, అతుల్యఘోష్‌లు భారత జాతీయ కాంగ్రెస్ నిన్నటి పతాకాన్ని ఉపయోగించకుండా నిరోధిస్తూ తాత్కాలిక ఇంజంక్షన్ జారీ చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును అలహాబాదు మున్సిఫ్ కోర్టులో నిన్న విచారణకు తీసుకున్నారు.

శ్రీ నిజలింగప్ప తరపు న్యాయవాదులు కోర్టుకు, కమ్యూనిస్ట్ ఆఫీసర్ వారు దావాలు చేయడానికి కోర్టువారు వాలుగు వారాల గడువు ఇచ్చారు.

స్థానిక కాంగ్రెస్ వాది శ్రీ రాంజి లాల్ ఆయన ఈ దావా వేశారు. కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాలలో పైన పేర్కొన్న వ్యక్తులు జోక్యం చేసుకోరాదని, భారత జాతీయ కాంగ్రెస్, ఎ. ఐ. సి. సి. సభ్యులను వారుకోరాదని కూడా తాత్కాలిక ఇంజంక్షన్ జారీ చేయాలని వాది కోరారు.

కేసులో ఇమిడివున్న చిక్కు అంశాల దృష్ట్యా, వ్యవహారం ప్రాధాన్యదృష్ట్యా సంబంధిత అధికారులు తెలుపడానికి ఎదురు అఫిడవిట్ దాఖలు చేయడానికి ప్రతివాదులు చిత్తశుద్ధితో గడువును కోరిన దృష్ట్యా దీని పూర్తి విచారణ జరగకుండా ఇంజంక్షన్‌ను జారీ చేయడం వాంఛనీయం కాదని మున్సిఫ్ పేర్కొన్నారు.

తత్లోగా తాత్కాలిక ఇంజంక్షన్‌ను జారీ చేయాలన్న వాదితరపున న్యాయవాదికోర్కెను కోర్టువారు తోసిపుచ్చారు.

అంతకు ముందు వాదితరపున న్యాయవాది శ్రీ గిరీష్‌చంద్ర వాదిస్తూ దేశంలో అల్లర్లు సృష్టించడానికి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల చట్టబద్ధమైన ప్రభుత్వాన్ని తొలగించడానికి ప్రతివాదులు రు. 50 కోట్లరు పైగా సొమ్మును కలిగి వున్నట్లు తమకు తెలియ వచ్చినదన్నారు.

ఇంజంక్షన్ ఉత్తర్వును జారీ చేయకుండ ప్రతివాదులకు నేటి మహాసభలో పార్టీ చిహ్నాన్ని పతాకాన్ని వినియోగించుకోడానికి అనుమతి ఇస్తే ప్రమాదమంటటానికాదా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ మంట కలుస్తుందని ఆయన అన్నారు.

న్యాయస్థానం వారు: 'పార్టీ చిహ్నం మరియు పతాకం సంబంధించిన వ్యవహారాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉత్పన్న మవుతాయి. సభలకు పతాకాన్ని ఉపయోగించడం వల్ల తీవ్ర పరిణామాలు ఉండవు''. దానిలో ఎ. ఐ. సి. సి. పేరిట ఇక్కడ ఒక సమావేశం జరిపితే అది వాంఛనీయమేనా అని న్యాయస్థాని అడిగారు.

బొంబాయి సభలకు హాజరవటానికి 3047 ప్రతినిధులు నిర్ణయం

కొత్త కాంగ్రెస్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : కాంగ్రెస్ మహాసభకు హాజరు కావలసిన 4743 మంది ప్రతినిధులలో బొంబాయి కాంగ్రెసు సమావేశాలకు 3047 మంది ప్రతినిధులు హాజరు కావటానికి అంగీకరించారని కొత్త కాంగ్రెస్ తాత్కాలిక ప్రధాన కార్యాలయం నిన్న భారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

ఈ ప్రకటనలో రాష్ట్రాల వారిగా బొంబాయి సభలకు హాజరు కావటానికి అంగీకరించిన సభ్యుల సంఖ్య లా క్రింది విధంగా ఉన్నది (బ్రాకెట్లలో ఆయా రాష్ట్రాలలో మొత్తం ప్రతినిధుల సంఖ్య లు వ్రాయబడినది)

ఆంధ్రప్రదేశ్ (348)—305, అస్సాం (146)—118, బీహార్ (509)—304, బొంబాయి (73)—34, ఢిల్లీ (43)—30, గుజరాత్ (235)—56, హర్యానా (86)—78, హిమాచల్‌ప్రదేశ్ (40)—37, జమ్మూ కాశ్మీర్ (55)—54, కేరళ (185)—96, మధ్యప్రదేశ్ (332)—318, మహారాష్ట్ర (330)—314, మైసూరు (272) 98, పంజాబ్ (123)—109, రాజస్థాన్ (213) 201, తమిళనాడు (376)—114, త్రిపుర (25)—25, ఉత్కల్ (172)—38, ఉత్తరప్రదేశ్ (758)—436, పశ్చిమబెంగాల్ (372)—137, పాండిచేరి (7)—5, గోవా (39)—25, మణిపూర్ (31)—6, పార్లమెంటు (15)—8, మొత్తం—(4743)—3047.

ధారణకు మహారాష్ట్రీ ఎం.ఎల్.ఏ ల నిర్ణయం

మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదాన్ని సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఇరు, కూటమిపార్టీకి మహారాష్ట్రకు చెందిన 24 మంది శాసన సభ్యులు బొంబాయి కాంగ్రెస్ మహాసభల సమయంలో సభాస్థలిదగ్గర ధరణ జరుపుతారు.

గుత్తస్వామ్యం, అక్రమవ్యాపార పద్ధతుల నిరోధం బిల్లు: లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 19 :

లోక్‌సభ నిన్న గుత్తస్వామ్య నిరోధం అక్రమ వ్యాపార పద్ధతుల అదుపు బిల్లును ఆమోదించింది. ఈ బిల్లును రాజ్యసభ యిదివరకే ఆమోదించింది. గుత్తస్వామ్య అక్రమ వ్యాపార పద్ధతుల విచారణ సంఘం ఏర్పాటుకు యీ బిల్లు అవకాశం యిస్తుంది.

గుత్తస్వామ్యం అక్రమ వ్యాపార పద్ధతుల పై అదుపునకు, నిషేధానికి ఈ బిల్లు అవకాశం యిస్తుంది. బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చకు కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ సమాధానం చెబుతూ, బిల్లును అధిక సంఖ్యాక సభ్యులు బలపర్చినట్లు పేర్కొన్నారు.

దేశంలో ఆర్థిక పారిశ్రామికాభివృద్ధిని ఆరికట్టటం ప్రభుత్వ లక్ష్యం కాదనీ అయితే అంగీకృత విధానాలకు వ్యతిరేకంగా వుండే వాటిని నిరోధించటమే బిల్లు లక్ష్యమనీ మంత్రి తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

బిల్లుకు సభ్యులు సవరణలు యిచ్చిన సవరణలను దేనిని మంత్రి అంగీకరించలేదు.

స్వతంత్రపార్టీ వారు పంపిన సవరణ ప్రకారం ప్రభుత్వ సంస్థలను కూడ గుత్తాధిపత్య సంస్థలుగా భావించవలసి వుంటుందని దీనిని తాము అంగీకరించజాలమని మంత్రి అన్నారు.

గుత్తస్వామ్యాన్ని నిరోధించటానికి యీ బిల్లు ఒక్కటే సరిపోదని, యింకా కొన్ని చర్యలు గైకొనవలసి వున్నదని శ్రీ అహ్మద్ ప్రకటించారు.

అమెరికా-ఇటలీ చిత్రం 'ది డామ్‌డ్' ఢిల్లీ చలనచిత్రోత్సవంలో

అత్యుత్తమంగా ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : భారత దేశంలో జరిగిన బాల్సన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో అత్యుత్తమ చిత్రంగా అమెరికా—ఇటలీ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన 'ది డామ్‌డ్'ను నిర్ణయించారు. దీనికి బంగారు నెమలి పతకాన్ని బహూకరించారు.

నిన్న జరిగిన ఉత్సవంలో యీ చిత్ర నిర్మాతల తరపున కుమారి ఇర్మ్‌గార్డ్‌కు కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ బహుమతిని అందజేశారు.

విజ్ఞాన భవన్‌లో నిన్న జరిగిన ఉత్సవంలో పలువురు సినీనటులు పాల్గొన్నారు.

చిన్న చిత్రాలలో అత్యుత్తమ చిత్రంగా క్యూబాదేశపు టేకింగ్ ఆఫ్ ఎట్ 18అవర్స్ చలన చిత్రాన్ని నిర్ణయించి బంగారు నెమలి బహూకరించారు.

భారత్ పేరిట టాంక్ విధ్వంసక రాకెట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : ప్రస్తుతం తయారు అయిన టాంకు విధ్వంసక రాకెట్ లను భారత ప్రభుత్వం మన సైన్యానికి సరఫరా చేసినట్లు రాజ్యసభలో శ్రీ మునిస్వామి చేసిన ప్రశ్నకు సమాధానంగా రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తెలియజేశారు.

ఇటువంటి రాకెట్‌లను దేశంలో తయారు చేయాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నట్లు మంత్రి చెప్పారు.

సహకార ధాన్యాల సేకరణ పథకం

లోక్‌సభలో మంత్రి జగ్జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు19: సేకరణధరలకు రైతులకు ఇవ్వవలసిన మేరకు ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే ప్రస్తుత సేకరణ విధానాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నిన్న లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియచేశారు.

శ్రీ రామసేవక్ యాదవ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఆహార ధాన్యాల వండించే భూములను వాణిజ్య పంటలకు మళ్లించకుండా ఇది నిరోధిస్తుందని చెప్పారు.

అంతకు ముందు ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానమిస్తూ, సంబంధిత రాష్ట్రాలతో సంప్రదించి ప్రభుత్వం సమీక్ష చేస్తుందని, చేయలసిన మార్పులు చేస్తుందని చెప్పారు. గోధుమ విషయంలో మొత్తం ఉత్పత్తిలో ఒక మండలాన్ని తాము ఇదివరకే ఏర్పాటు చేశామన్నారు.

శ్రీ సమర్‌గుహ అడిగిన ప్రధాన ప్రశ్నకు శ్రీ షిండే సమాధానమిస్తూ 1969—70 జరిగే పంటల పరిస్థితి మొత్తం మీద బాగా ఉన్నదని, ఇది ఆహార పరిస్థితిని తేలిక చేయగలదని చెప్పారు.

—o:o—

తమిళనాడు అసెంబ్లీ కాంగ్రెస్ పరిస్థితి

కరుణానిధి వివరణ

మద్రాసు, డిసెంబరు 19 : తమిళనాడు శాసన సభలో కాంగ్రెసు ప్రతిపక్షానికి చెందిన 49 మంది సభ్యులలో 47 మంది కాంగ్రెస్‌లోనే ఉండగలరని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి.జి. కరుత్తిరాజన్ నిన్నటి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీమతి గాంధి నాయకత్వాన గల కొత్త కాంగ్రెసులో చేరిన మిగతా యిద్దరు సభ్యులు వారంతట వారే పార్టీ వదిలిపోగలరని భావిస్తున్నానని, లేకపోతే వారిపై చర్య గైకొనడం తప్పనిసరి కాగలదని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించిన "దారిద్ర్యం తొలగింపు" నినాదాన్ని గురించి ప్రస్తావిస్తూ "అధికారం నుంచి తొలగండి, ఆస్తులు పదలండి" వంటి నినాదాలు ప్రధాని వర్గం విషయంలోనే మరింత సముచితంగా ఉండగలదని ఆయన వ్యాఖ్యానించారు.

పార్లమెంట్‌ను రద్దు పరచాలని, సంధ్యకాల ఎన్నికలకు ఉత్తర్వు చేయాలని ఆయన కోరారు.

నిష్పాక్షికంగా వుండే భారత్ నాయకుని తీర్పు ఆమోదిస్తాం

కాంగ్రెస్‌లో చీలికపై మొరార్జీ ప్రకటన: '6నెలల్లో ఇందిరప్రభుత్వం పతనంతప్పదు

కాంగ్రెస్‌నగర్, డిసెంబరు 19 – కాంగ్రెస్‌లో చీలిక గురించి నిష్పాక్షికంగా వుండే భారతీయ నాయకుడు యివ్వగల తీర్పును తాము, తమ సహచరులు అంగీకరించగలమని అయితే అపజయపక్షంవారు కూడా దీనిని అంగీకరిస్తే ఆ తీర్పుకు కట్టుబడి వుండగలమని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్నిక్కడ ప్రకటించారు.

మధ్యవర్తిత్వం విషయంలో మీరు మరి పైనా మనసులో అనుకొంటున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా రెండు పార్టీలవారికి అంగీకారం కాగల నాయకులు లభ్యంకావటం కష్టంకాదు అని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

మీ మనస్సులో శ్రీ జగజీవన్ రామ్ తెలుసు అన్నదా? అని ఒక విలేకరి అడిగారు.

శ్రీ జగజీవన్‌రామ్ ఇంకా జనరల్‌గా నిష్పాక్షికంగా వ్యవహరించే నాయకుడు పరిధిలో వున్నారు. అటువంటివారికి కొదువలేదు అని శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు.

ఆరు నెలలలోగా శ్రీమతిగాంధి ప్రభుత్వం పతనం కావటం ఖాయం అని శ్రీ దేశాయ్ చెబుతూ వినాయకుడైనా ప్రజలను ఎల్లవేళలా మోసపుచ్చజాలరని ప్రకటించారు.

పోర్ బందర్‌లో పోలీస్ కాల్పులు

ఇద్దరి మృతి : 17 మందికి గాయాలు

పోర్‌బందర్, డిసెంబర్19: నిన్నటిక్కడి అల్లర్లకు దిగిన కూలీలపై (జాలర్లు) కేంద్ర రిజర్వు పోలీసులు కాల్పులు జరపడంతో ఇద్దరు మరణించారని, 17 మంది గాయపడ్డారని అధికారయుతంగా తెలిసింది.

కమనిషనర్ హద్దులలోపల సభలు, సమావేశాలను నిషేధిస్తూ జునాగడ్ జిల్లా మేజిస్ట్రేటు విధ్వ 144 వ సెక్షన్‌ను విధించాడు. ఇది నిన్నటివరకు ఇది లోపల పాటు అమలులో వుంటుంది.

బొంబాయి, డిసెంబరు 19 : 15 రోజులుగా దేశంలోని ముఖ్య చట్టవ్యాపారకేంద్రాలలో పెర్ హ్యాండ్లర్‌లు చేస్తున్న సమ్మెను వెంటనే విరమించాలని నిర్ణయించారు.

ఖాజీపేటలో కాల్పులు

విద్యుత్ దొంగిలిస్తున్న దుండగులలో ఒకని మృతి

సికంద్రాబాద్, డిసెంబరు 19 : బాలసీట రైల్వే స్టేషన్‌పైన గూడ్సు యార్డ్‌లో గత రాత్రి విద్యుత్‌తో నిండివున్న వ్యాగన్‌నుబద్దలు కొట్టి విద్యుత్‌ను అపహరించడానికి ప్రయత్నించిన దుండగుల మీటాన్ రైల్వేరక్షక దళం సభ్యుడు బాల్బులు జరపడంలో ఒక వ్యక్తి మరణించాడు.

20 మంది దుండగులు వ్యాగన్‌లోనుంచి విద్యుత్‌ను సంచులలో నింపుతుండగా రైల్వే రక్షక్ దళం ప్రతిఘటించాడు. ఒక దుండగుడు రక్షక్‌పై కొట్టినట్లు చెప్పబడుతుంది. దానితో రక్షక్ ఆత్మరక్షణ కొరకు కాల్పులు జరపడంలో దుండగులలో ఒకడు మరణించాడు. మిగిలిన వారు తప్పించుకొని పోయారు.

కృష్ణప్ప విమర్శ బాధ్యతారహితం

మైసూరు ముఖ్యమంత్రి నిరసన

బెంగుళూరు, డిసెంబర్ 19: పార్లమెంటు సభ్యుడు, కొత్త కాంగ్రెసులో నాయకుడు అయిన శ్రీ ఎం. వి. కృష్ణప్ప మొన్న చేసిన తీవ్ర ఆరోపణలను చూచి తాము చాలా బాధపడుతున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడు యిచ్చట పేర్కొన్నారు.

తనకు వ్యతిరేకంగా వున్న రాజకీయ శత్రువులపై కేసులు పెట్టించటంతో సహా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ అనేక అక్రమచేష్టలను తిమకొంటున్నట్లు శ్రీ కృష్ణప్ప మొన్న ఆరోపించారు.

శ్రీ కృష్ణప్ప ఆరోపణలపై శ్రీ పాటిల్ నిన్న వ్యాఖ్యానిస్తూ యీ ఆరోపణలను చెయటానికి ముందు ఆయన యదార్థాలను పరిశీలించి వుండవలసిందని విలేకరులతో చెప్పారు.

శ్రీ కృష్ణప్ప చేసిన ఆరోపణలకు అసలు ప్రాతిపదిక లేదనీ, అసందర్భమైనవనీ శ్రీ పాటిల్ అన్నారు.

అహ్మదాబాద్ మహాసభలకు ప్రతినిధులను పంపే బాధ్యత పార్టీదే కాని, యిందులో తమకు ఎటువంటి పాత్ర లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ వ్యవహారాలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దూరంగా అట్టిపెట్టి అచ్చితంగా వ్యవహరిస్తున్నట్లు కూడా శ్రీ పాటిల్ స్పష్టం చేశారు.

మైసూరు రాష్ట్రంలో కరువు బాధితులకు సహాయ కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలు దుర్వినియోగం జరిగినట్లు, దీనిపై విచారణ జరుపాలని తాము కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర, నిరోధక సంస్థను కోరుతున్నట్లు శ్రీ కృష్ణప్ప చేసిన ప్రకటనను శ్రీ పాటిల్ నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వము, కేంద్ర నేర నిరోధక సంస్థ తమ తీరులో వున్నట్లు శ్రీ కృష్ణప్ప ప్రకటించటం అర్థరహితం అని నిరసించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు సమ్మెను విరమించాలని నేటి రాత్రి నిర్ణయించినట్లు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎల్ రాజ్ ప్రకటించారు.

దక్షిణ రైల్వే

నోటీసు

ప్రయాణీకులకు తమ టిక్కెట్లు యిచ్చి ఇవ్వడము మరియు అర్థ్యము లేక దాటిపోయిన పెద్ద రైల్వే స్టేషనులలో టిక్కెట్లు యిచ్చుట కొరకు బుకింగు విండో 24 గంటలు తెరచి యుంచబడును. చిన్న స్టేషనులయందు రైలు వచ్చుటకు ఒక గంట ముందుగా బుకింగు విండోలు తెరచి యుంచబడును. బుకింగు విండోలు తెరుచుటకు నిర్ణయించిన గంటలు అన్ని స్టేషనులలో బుకింగ్ ఆఫీసు విండోలపై కూడ సూచనగా మరియు ప్రదర్శించబడి యున్నవి.

ప్రజలకు టిక్కెట్లు పొందుటలో యిబ్బంది కష్టములు కలిగినను లేక బుకింగు ఆఫీసు విండోలపై ప్రదర్శించబడినట్లు నిర్ణీత గంటలకు బుకింగు విండోలు తెరువకపోయినను, ఆ విషయమును తగు చర్య తీసుకొనుటకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు–3 వారి దృష్టికి తీసుకొని రావలసినదిగా కోరడమైనది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించబడిన పనులకు లంప్సం మరియు రేట్ కంట్రాక్టు పద్ధతి మరియు నిర్ణీత కాలపరిమితి కలిగిన కాంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, విశాఖపట్నం—3 వారిచే, ఆయన ఆఫీసులో 6-1-1970 పాయత్రము 3-30 గంటలవరకు తీసికొనబడి, అదేరోజు సా॥ 4 గంటలకు పాల్గొన దగిన టెండరుదారులు లేక వారిచే నియమించబడినవారి సమక్షమున తెరవబడును.

పనుల నెం.	పని పేరు	టెండరు పెడ్యూలు చేరవలసిన కడపటి తేది	టెండరు పెడ్యూలు ఖరీదు	టెండరు పెడ్యూలు కొరకు అప్పు యిచ్చు కడపటి తేది	టెండరు పెడ్యూలు అమ్మకపు తేది	టెండరు పెడ్యూలు తెరచు తేది
1.	విలూరు నుమగ్రనీటిపథకం పథకము. స్టేజ I క్రింద 0.9 ఎం.జి.డి. కపాసిటీ వాటరు ట్రీటుమెంటు ప్లాంటునకు సరిపడు మెకానికలు, ఎలెక్ట్రికలు, ఎక్విప్‌మెంటు మరియు పైపు కనక్షనులతో పని యిచ్చుటకు మరియు దానికి సరిపడు సివిల్ వర్క్సు కట్టుటకు.	6—1—70	రూ. 9000/—	తు 12-36 అమ్మకం మధ్యలో నే	27—12—69	22—12—69	18 నెలలు
2	భీమవరం నీటి సరఫరా పథకము స్టేజ I బిక్రింద 1.25 ఎం.జి.డి. కపాసిటీ వాటరు ట్రీటుమెంటు ప్లాంటునకు సరిపడు మెకానికలు, ఎలెక్ట్రికలు ఇక్విప్‌మెంటు మరియు పైపు కనక్షనులతో పని యిచ్చుటకు మరియు దానికి సరిపడు సివిల్ వర్క్సు కట్టుటకు.	6—1—70	రూ. 15000/—	తు. 12-36 అమ్మకం మధ్యలో నే	27—12—69	22—12—69	18 నెలలు

టెండరు పెడ్యూలు, డాక్యుమెంటు పై నుదహరించిన లేదీ లగాయతు ఈ దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. టెండరు పెట్టదలచినవారు పై నుదహరించిన కమను (పెడ్యూల్ ఖరీదు) చెల్లించవలెనని "పి.డబ్ల్యు. డి. ఆర్" అకౌంటు హెడ్ క్రింద "ఎగ్జిక్యూటివు ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, రాజమండ్రి" పేరిట డిమాండు డ్రాఫ్టు తీసి, పనుల వివరములను, వివరములుగల టెండరు నోటీసు, పెడ్యూల్ స్టాంపు వగైరా సరి యికొరకు పెట్టుకొను దరఖాస్తులతో జతపరచి ఈ దిగువ సంతకందారు ఆఫీసులో పై నుదహరించిన తేదీ లోపున చేరునట్లు పంపవలెను.

సూచన :– వివరములు గల టెండరు పెడ్యూల్సు పోస్టుద్వారా పంపించుటకు ఎక్కువకి 3 రూపాయిలు 50 పైసలు అదనముగా చెల్లించవలెను.

బి. వెంకటరత్నం,
సూపరింటెండింగు ఇంజనీరు,
పబ్లిక్ హెల్త్, పైజాగ్.

మయూర్ డీజిల్ పంపు సెట్

నిరాటంకంగా పనిచేస్తుంది
దీనిని అమర్చుకొని
నిశ్చింతగా వుండండి.



మయూర్ పంపు సెట్‌యొక్క విశిష్ట లక్షణములు :-

• దృఢమైన నిర్మాణం • ట్రాలి మీద సులభంగా ఎచటకైనా కొనిపోబడగినది. • బ్యాంకు యొక్క సహాయం వల్ల లభించగలదు • విక్రయ అనంతర సేవా వ్యవస్థా. గ్రీవ్స్ కాటన్ కంపెనీ ద్వారా జరుపబడును.



మహారాష్ట్ర సహకారీ ఇంజనీరింగ్ సొసైటీ లిమిటెడ్, కొల్హా

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. మార్గశిర శు. ద్వాదశి
1969 సం. డిసెంబర్ 20, శనివారం
తిథి : ద్వాదశి: సా. 6.32, శరణి: మ.1.59
నక్షత్రం: రాత్రి 2.48 కుదలు 4.3 వరకు.

1969 సం. డిసెంబరు 21 ఆదివారం
తిథి. త్రయోదశి: సా. 7.45, కృత్తిక: మ. 3.36, నక్షత్రం: లేదు.

ఆంధ్రపత్రిక

ఒరిసాయివి యొనరించిన
వరవర యుపియము తన మనంబునకగు దా
పురుతకు నవి నేయుకునికి
నరాయణము వరమధర్మ నధములకెల్లన్
(సుపోభారతము)

శ్రీ సౌమ్యనామ సం. మార్గశిర శు. ద్వాదశి
శనివారం

కాంగ్రెస్ మహాసభలు

—:o:—

ఆ మ్మ దా బా దు లో కాంగ్రెస్ మహాసభలు జరుగుతున్నాయి. అయితే ఇవి పూర్వపు కాంగ్రెస్ మహాసభల వంటివి కావు. ఇప్పుడు కాంగ్రెస్ విడిపోయింది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద క్రొత్త కాంగ్రెస్ ఏర్పడింది. వారు గూడా ఈ నెలలోనే మహాసభలు జరుపుకుంటున్నారు.

కాంగ్రెస్‌లో వచ్చిన ఈ చీలికకు కారణాలు, అందుకు సంబంధించిన చరిత్ర అందరికీ తెలిసినటువంటిదే. అయినా ఇచ్చట కొన్ని ముఖ్యవిషయాలు చెప్పవలసి ఉంది. కాంగ్రెస్ జాతీయ వాదాన్ని గట్టిగా అవలంబించి ఉండగా కొత్త కాంగ్రెస్ జాతీయవాద విరుద్ధ శక్తులతో చేతులు కలుపవచ్చు నన్న పద్ధతిలో వ్యవహరిస్తున్నట్లుతోస్తుంది. కమ్యూనిస్టులతో వుపేతులు కలిపితే తప్పేమిటి అని ఎన్నో కొత్త కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం పైన్న మాటలను బట్టి ఈ రకమైన ఊహకు ప్రతీతి ఏర్పడుతుంది. ఇటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకునే శ్రీ పేర్కొన్న మితవాద కమ్యూనిస్టు పార్టీ" అన్న నామకుంఠయంతో అభివర్ణింపడం ప్రాయగుతుందా అనిపిస్తుంది.

ఇప్పుడు ఏర్పడి ఉన్న పరిస్థితిలో కొన్ని సంవత్సరాల పాటు దేశంలో నిశ్రేమ ప్రభుత్వాలు ఏర్పాటు కావలసిన అవసరం తప్పదా అని పరిపాలనా సహజం. శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేస్తూ "కాంగ్రెస్‌లో చీలిక వల్ల ఏర్పడిన పరిస్థితి మూలంగా గత్యంతరంలో కొన్ని సంవత్సరాల పాటు నిశ్రేమ మంత్రివర్గాలు ఏర్పడవలసి వస్తుంది. ఏ పార్టీకి చెందిన వారిని ప్రధానిగా పూర్తి మెజారిటీ ఉన్నదానికి అనగా నేను అనుకోను ఇది "ప్రస్తుత కాంగ్రెస్ స్థితి. మనకు తెలియుంది తెలుసుకుంటే తప్ప ఇది ఇంతే" అయినా తమ భావాన్ని వివరించారు.

మనస్సుకు అందుతున్నంత వరకు పరిస్థితి ఇది అయినప్పుడు, దేశంలో పనిచేస్తున్న రాజకీయ పక్షాలను గురించి జాగ్రత్తగా అయినా మదింపు చేసుకోవలసిన స్థితి ఉంది. దేశంలో జాతీయ శక్తులు, తద్విరుద్ధ శక్తులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. రాజ్యాంగాన్ని కాపాడవలసిన శక్తులు గూడా తలపడుతున్నాయి కాబట్టే ఈ అన్ని శక్తులను జాగ్రత్తగా విశ్లేషించి మాచుకొని, ఏమి చేస్తే దేశం యొక్క ప్రజాస్వామ్య లభ్యున్నతికి ఈ క్లిష్ట సమయంలో మార్గం ఏర్పడుతుందో మాచుకోవలసిన అవసరం అన్ని పార్టీలయందు, ముఖ్యంగా ప్రజాస్వామ్య వర్గాలలో సర్వవిధస్వాతంత్ర్యాలతో నిమ్మకిం ఉన్న రాజకీయ వర్గాల యందు ఉంది.

ఇప్పుడు కాంగ్రెస్ అన్నది కేంద్రంలో అధికారంలో ఉన్న అధికార కాంగ్రెస్‌కు ప్రబలపక్షంగా పనిచేస్తున్నది దేశంలోని ప్రతిపక్షాలలో కాంగ్రెస్ ప్రతిపక్షమే పెద్దది కావడము, భారతదేశపు పార్లమెంటరీ చరిత్రలో మొదటి ప్రతిపక్షపు నాయకుడు పదవిని పొందడంవలన ఇచ్చట కాంగ్రెస్ బాధ్యత పూర్వకంగా గూడా ఇనుమిక్కిలియై పరిణమిస్తున్నది అందువల్లనే ఈ కాంగ్రెస్ ఇప్పుడు దేశంలోని జాతీయ శక్తులను సమీకరించి, నియంత్రిత్వ శక్తులను, నియంత్రిత్వ లక్షణాలను అరికట్టడానికి ఒక్కటి కావలసి వచ్చింది. ఈ పరిస్థితిలో కమ్యూనిస్టులు, ప్రచ్ఛన్న కమ్యూనిస్టులు వడగ విప్పారు. అభివృద్ధి, సోషలిజం అన్న మాటలు బ్రహ్మ పదార్థంలాగా అనిర్వచనీయాలుగా; అజ్ఞేయాలుగా రూపుకట్టాయి ఈ స్థితి నుంచి దేశంలో, దేశంలోని ఆలోచనా పద్ధతిలో వ్యవస్థ ఏర్పడాలి అంటే, ప్రతిపక్షాలు తమకు తాము ఆత్మ పరిశీలన చేసుకొనవలసినదే గాక, దేశంలోని పరిస్థితులను సాకల్యంగా పరిశీలించుకొని వ్యవహరించవలసి ఉంటుంది.

ప్రజాస్వామ్య సామ్యవాద శక్తులను జాతీయవాద శక్తుల నుంచి దూరంచేసి, అనంతరం ఆ రెండు శక్తులను చిన్నాభిన్నం చేయవచ్చునన్న సిద్ధాంతంలోని వైపరీత్యాన్ని గ్రహించి ఇటు ప్రజాస్వామ్య శక్తులు, ఇటు ప్రజాస్వామ్యవాద శక్తులు గూడా పనిచేయవలసిన తరుణం అన్నమైంది. ఇక్కడే అహ్మదాబాద్ కాంగ్రెస్ సామ్యవాద శక్తులకు అనగా సర్వ ప్రజాస్వామ్యవాదులకు సముచిత మార్గాన్ని నిర్దేశించగల పద్ధతిని రూపొందించవలసి ఉన్నది. ఈ కార్యాన్ని అహ్మదాబాద్ సభలు సాధించగలిగితే, అప్పుడు దేశంలో అవ్యవస్థలో పడిన రాజకీయ పరిస్థితి తిరిగి సువ్యవస్థం కాగల అవకాశమే కాదు పద్ధతే ఏర్పడుతుంది.

నాయకులచే ముందుగా పావచేయ

కొత్త కాంగ్రెస్ ఆర్థిక విధాన పరిశీలక బృందం సూచన: విలాసాలు తగ్గాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 19 : రాజకీయ నాయకులు, ప్రభుత్వంలోను వెలుపల ఉన్నత స్థానాలలో ఉన్నవారు, అన్ని జీవిత రంగాలలో, ముఖ్యంగా పొదుపునకు సంబంధించిన విషయాలలో ప్రజల కాలానికొచ్చారని కొత్త కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం, ఆర్థిక విధానంపై ఏర్పాటు చేసిన బృందం పేర్కొన్నది.

విలాసంగా కనిపించే విమానాలను, అణచివేయాలన్న కాంగ్రెసు ప్రభుత్వాల చిత్తశుద్ధి, ముందు ఆ ప్రభుత్వం సభ్యులు దానిని తమపై విధించుకొనడం ద్వారా బుజువు చేయాలని బృందం సూచించింది.

33 మంది సభ్యులుగల ఈ బృందానికి శ్రీ కె.డి. మాలవ్య అధ్యక్షులు.

ఈ బృందం ఈ క్రింది సిఫార్సులు చేసింది : 1. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, అందరు మంత్రులు, అధికారులు దిగుమతులు చేయబడిన కార్లను వైపోటు గానగాని, అధికారికంగానగాని వినియోగించడం నిరసించి, ఆ కార్లను విదేశీ టూరిస్టులకు వినియోగం నిమిత్తం టూరిజం శాఖకు అప్పగించాలి.

2. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు ఇరిదుగల వినియోగ రీత్యా వాంఛనీయమైన ఫర్నిచర్ గల చిన్న ఇళ్లలోనికి మారాలి. వారు తమకు ఇబ్బంది కలిగినా సరే ప్రజల డబ్బు ఖర్చు చేయడాన్ని తగ్గించుకోవాలి.

3. మంత్రుల స్వంత సిబ్బంది అత్యవసరమైన దానికన్నా ఎక్కువ ఉండకూడదు.

4. వ్యక్తిగతమైన, అధికారికమైన ఉత్సవాలన్నింటిలోను, అలంకారాలు, దీపాలు మొదలైనవాటికయ్యే ఖర్చును, తగు చర్యలు గైకొనడం ద్వారా తీవ్రంగా తగ్గించివేయాలి.

5. ప్రభుత్వ భవనాలను విలాసవంతంగా అలంకరించడం కూడా దీర్ఘకాలంగా చర్చనీయాంశమై ఉంటున్నది. ప్రభుత్వ కార్యాలయాలలో అనవసరపు ఖర్చులు తగ్గించడానికి ఎన్నో మార్గాలున్నాయి. ప్రభుత్వ భవనాల్లో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయబడే నేరుగా మాట్లాడడానికి వీలయిన టెలిఫోన్ల సంఖ్యను తగ్గించాలి. కొద్ది మందికి మాత్రమే ఈ సదుపాయం ఇవ్వాలి. ఇతరులకు ఎక్స్‌టెన్షన్‌లను ఇవ్వాలి.

6. ప్రభుత్వ శాఖల్లో దండగ ఖర్చులను, నివార్యమైన ఖర్చును తగ్గించడానికి యువ శక్తితో కృషి చేయాలి.

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు అప్పుడప్పుడు తనిఖీ జరిపి, పొదుపు ఆశయాన్ని అమలుపర్చాలని బృందం సూచించింది.

సప్లయిర్లలో చీలిక

(1 వ పేజీ తరువాయి)

విన్న విద్రోహ కార్యకలాపాలకు నిధులు ఇవ్వకి ఇవ్వ ప్రేరేపకులకు వెళ్ళిపోయారు. అభిప్రాయాన్ని చంపుకున్న పై జిల్లాల కాంగ్రెస్ యువజన కొందరు తమ సంఘపు పట్టుల్లో కూడా పేర్కొన్నారు.

ఈ కరపత్రంలో పేర్కొన్న మితవాద శక్తుల కార్యకలాపాలు ముఖ్యంగా చాలారే జేశ్వరరావును ఉద్దేశించి పేర్కొన్నవే. ఆయన కాలాని పోలీసులకు స్వేచ్ఛగా పోయాడని మార్క్సిస్టు-లెనినిస్టు వర్గాలవారు చెపుతున్నారు. అయితే ఆయనను తామే అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

సిక్కులైట్ వర్గాలలోని అనేకమంది సభ్యులు పూర్వపరాలను ఇప్పుడు అరా తీస్తున్నారు. ఇప్పటికే ఏరివేత కార్యక్రమం ఆరంభమైనట్లు సూచనలుకూడ కన్పిస్తున్నవి. మితవాద శక్తులన్నింటిని త్వరలోనే తొలగించనున్నారు.

రెండవదశ పోరాటం

భూస్వాములు, బూర్జువాతత్వపట్ల సానుభూతిగల వారినందరినీ ఏరివేయడం పూర్తి అయినతర్వాత రెండవదశ పోరాటం ప్రారంభం కాగలదని మార్క్సిస్టు లెనినిస్టు వర్గాల వారు చెపుతున్నారు.

చౌదరి రాజేశ్వరరావు తమ ఆరెస్టుకు ముందు పాలపట్నం తాలూకాలో పనిచేసే వారు.

హత్యలు, దోపిడీలకు మహిళ నాయకత్వం

పోలీసులు కాల్చి చంపివేసిన పంచాడ కృష్ణమూర్తి భార్య యిప్పుడు పాలపట్నం తాలూకాలో రాజేశ్వరరావు స్థానంలో పని చేస్తోంది. ఆమె పేదకుటుంబాలలోని స్త్రీలకు బోధనలు చేస్తోంది. అనేక దోపిడీలకు, హత్యలకు ఆమె నాయకత్వం వహించినట్లు అరోపించారు. నిర్దాక్షిణ్యంగా ఆమెయే కొందరి తలను నరికివేసిందనికూడా ఆరోపించారు.

మద్రాసు, డిశంబరు 19 : రెండు ట్రక్కుల నిండా కొనిపోబడుతున్న దొంగ రవాణా వస్తువులను మంగళూరు వద్ద కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

ఈ వస్తువుల విలువ రెండు లక్షల రూపాయలుంటుందని అంచనా. ట్రక్కులోని మనుషులను ప్రశ్నలు వేస్తున్నారు.

అంతర్జాతీయ చిత్రోత్సవాలు: దక్షిణాదిపై కేంద్రం చిన్నచూపు

18 మంది ఎం. పి. ల విచారం

న్యూఢిల్లీ, డిశంబరు 19 : నాల్గవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో దక్షిణ భారతీయ చలనచిత్ర పరిశ్రమకుగల పాకుల్లను కేంద్ర సమాచారశాఖ మంత్రిత్వశాఖ ఉపేక్షించడంపట్ల 16 మంది పార్లమెంటు సభ్యులు తమ విచారాన్ని వెలిబుచ్చారు. ఈ మేరకు నేడు ఒక ప్రకటన జారీ చేశారు.

ఈ విభాగాన చెయిటుం సమాచార మంత్రిత్వ శాఖవారి చిన్న చూపుకు, న్యాయంచట్ల వారికి ల పేరాశ స్వభావానికి నిదర్శనం. సత్యజిత్ రాయ్, తపనరాయ్ చిత్రాలలో 65 శాతం చిత్రాలకు బాధ్యత వహించే దక్షిణాది పరిశ్రమకు ఎంత ప్రాతినిధ్యాన్నిచ్చినా చాలదు. ఇట్టి దశలో తమిళనాడు ప్రభుత్వం పాప్రాయ ఫీలం ఉత్సవాలకు తన సహకారాన్ని ఇవ్వబోయేది లేదు అన్నా ఆశ్చర్యపడక్కరలేదు" అని ఈ ఎం.పి.లు అందులో పేర్కొన్నారు.

ఈ ప్రకటన చేసిన వారిలో శ్రీ పార్థసారథి, శ్రీమతి యశోదారెడ్డి, శ్రీ ఎస్.ఎన్. మారిస్వామి, శ్రీ టి. చెంగల్వరాయన్, శ్రీ ఎస్. ఆర్. మునిస్వామి, శ్రీ టి.వి. ఆనందన్‌లు ఉన్నారు.

—:o:—

సినిమాలలో నగ్న దృశ్యాలు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ వ్యతిరేకత

కలకత్తా, డిసెంబరు 19 సినిమాలలో ముద్దులు, స్త్రీ నగ్న ప్రదర్శనలు ప్రవేశపెట్టడం అనుచితమని పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్.ఎస్. ధవాన్ అభిప్రాయపడ్డారు. మంచి కళాభి వివేకానికి ఈ దృశ్యాలు కీలకమైనవి కావు. ఇట్టి దృశ్యాలు లేకుండా ఉత్తమ కళాఖండాలను తీయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

కలకత్తాలో నాల్గవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవ సన్నాహాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ పై అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

పాశ్చాత్య (పాచ్య సమాజాలలో మనుషిక మైన వ్యత్యాసాలున్నాయి. వీటిని గుర్తించకుండా మనం పాశ్చాత్య చిత్రాలనుంచి ఒకే సారి కొన్ని విషయాలను అనుకరించాలనుకోకూడదు. వ్యాపార దృష్టిలో ముద్దులు నగ్న దృశ్యాలు ప్రవేశపెట్టడం సమాజ శ్రేయస్సుకి భంగకరం.

భారత స్త్రీలకు కొత్త దృక్పథం

కొత్త ఎ.ఐ.సి.సి. మహిళా ఉప సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 19 : భారతీయ మహిళ జీవితం, దృక్పథాల్లో మౌలికమైన మార్పు సాధించడానికి "కొత్త ప్రయత్నం" చేయాలని కొత్త ఎ. ఐ. సి. సి. మహిళా ఉప సంఘం సంస్థను కోరింది.

"రాష్ట్రసంబంధమైన సమానత్వం అంటే జీవితంలో పూర్తి సమానత్వం అని అర్థం కాదు" అని శ్రీమతి పద్మజా జైన్ నాయకత్వాన గల ఈ విభాగం కొత్త కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం సమర్పించిన నివేదికలో పేర్కొన్నది.

రాష్ట్ర సంబంధమైన సమానత్వం ఒక ప్రారంభ చర్య మాత్రమేనని, దాని తర్వాత మరిన్ని పూర్తి నిజంగా పెంపొందించడానికి నిరంతరమైన ఉద్యమం సాగాలని నివేదిక వివరించింది.

"సంక్లిష్టం"మైన ఈ కృషిని, కాంగ్రెసులోని మహిళా విభాగం లక్ష్యం తుదిదాకా చేపట్టాలని నివేదిక కోరింది.

ఇది జరగాలంటే సంస్థ స్వరూపమే మారాలని మహిళా ఉపసంఘం భావించింది.

నాగపూర్, డిసెంబర్ 19: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ఆచార్య వినోబాభావేతో కాంగ్రెస్‌లో చీలికను గురించి చర్చించారు.

రెండు పార్టీల మధ్య రాజీపరిష్కారానికి కృషి చేయవలసిందిగా తనకు వచ్చిన విజ్ఞప్తులను పరిశీలిస్తున్నట్లు శ్రీ భావే శ్రీ నాయక్‌తో చెప్పినట్లు తెలిసింది.

వియత్నామ్, పశ్చిమాసియా నైజీరియాల్లో యుద్ధ విరమణ

సమితి సర్వప్రతినిధి సభ విజ్ఞప్తి

న్యూయార్క్, డిశంబరు 19: వియత్నామ్, పశ్చిమాసియా, నైజీరియాలలో వెంటనే పోరాటం విరమణ జరగాలని సమితి సర్వప్రతినిధి సభ ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానం ఆమోదించబడిన తర్వాత సర్వ ప్రతినిధి సభ 24 వ సమావేశం మొన్న రాత్రి వాయిదా పడింది.

గత మూడు మాసాలుగా జరిగిన సమావేశాలలో పైన పేర్కొనబడిన సమస్యలపై ప్రస్తావించి చర్చలు జరుగలేదు. కాని సందర్భానుసారంగా ప్రత్యక్షంగాను పరోక్షంగానో చర్చించబడినవి.

ఈసారి సమావేశాలలో చర్చలు ఉద్రేకం లేకుండా సౌమ్యంగా నడవినవని అమెరికా ప్రతినిధి చార్లెస్ యోస్ట్, బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్డన్‌లు వ్యాఖ్యానించారు.

కొన్ని సందర్భాలలో అగ్రరాజ్యాలు ఏకమై మెజారిటి సంఖ్యలో వున్న చిన్న, మధ్య రకం దేశాలకు వ్యతిరేకంగా వాటు చేయుటం ఈ సమావేశాలలో పేర్కొనబడిన విషయమని. చర్చలు ఉద్రేకంగా లేకపోవడానికి ఇది ముఖ్య కారణమని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

సమితి సర్వ ప్రతినిధి సభ అధ్యక్ష స్థానంలో వున్న మిస్ బ్రాక్స్ (ఆఫ్రికన్ మహిళ) మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధ నివారణకు సమాధాన మార్గాలను అన్వేషించడానికి అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పి. డబ్ల్యు.డి అసిస్టెంట్ ఇంజనీర్ అరెస్టు

రు. 200 లంచం తీసుకొన్నటు నేరారోపణ

కాకినాడ, డిసెంబర్ 19 : ఇక్కడి పి. డబ్ల్యు.డి. అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. వి. ప్రసాదరావును మొన్న సాయంత్రం అయన ఆఫీసులో ఉండగానే అవినీతి నిరోధక శాఖ డిప్యూటీసూపరింటెండెంట్ శ్రీకృష్ణరాజు, కాకినాడ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రామచంద్రుడు సమక్షంలో అరెస్టు చేశారు.

ఉద్యోగ కాంట్రాక్టు పరంగా ఒక వ్యక్తి వద్ద నుంచి తిరిగి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 200 లంచంగా కె. వి. ప్రసాదరావు తీసుకున్నాడని నేరారోపణపై ఈ అరెస్టు జరిగింది. ప్రసాదరావుకు 200 పూర్తి చేయడానికి చివరి వాయిదాగా వీరాజు 7వ తేదీన తెచ్చిన రు.47స్వాధీనపర్చుకున్నారు.

కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అసిస్టెంట్ ఇంజనీయరును జామీను పైన విడుదల చేశారు.

—:o:—

కొలంబోలో చంద్ర శిల ప్రదర్శన

కొలంబో, డిసెంబరు 19: చంద్రగములు అపోలో-12 వ్యోమ నౌకలోపాయి, అక్కడి నుంచి తెచ్చిన 'చంద్రశిలాశకలం' మొదలానిని నిన్నటినుంచి కొలంబో మ్యూజియంలో ప్రజలకు ప్రదర్శిస్తున్నారు.

ఈ చంద్రశిలను ఒకగాజు గోళంలో వుంచారు. ఈ గాజుగోళంలోని శోభాయమానమైన దీపపుకాంతుల మధ్య వుంచారు. ప్రక్కనే చంద్రుని నమూనా ఒకటి వుంచారు. డిసెంబర్ 20 దాకా ఇక్కడ ప్రదర్శనలు వుంటుంది. ప్రస్తుతం ఈ చంద్రశిలాశకలం ప్రపంచ పర్యటనలో వున్నది. డిసెంబర్ 22 న లేదీన భారత్‌కు తీసుకుని వస్తారు.

లేఖలు

ఆస్తి హక్కు

ఆర్యా!

"కమ్యూనిస్టు పార్టీ ఇతర రాజకీయ పార్టీలకు సమోయ పడాలంటే ఉరి తీయబడే వాడికి ఉరితాడు సమోయబడినట్లుగానా మాత్రమే సమోయపడాలన్న" జైన్ మాత్రాన్ని ఆచరణలో పెట్టటానికి భారత కమ్యూనిస్టులకు మంచి అవకాశం లభించింది. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయగలమని ప్రకటనలుచేసిన కమ్యూనిస్టు నాయకులు తాముగా ఆ పని చేయలేకపోయినా ఇందిరా కాంగ్రెసు ద్వారా ఆ పని చేయించవలానికి సిద్ధపడ్డారు. కాంగ్రెసు పార్టీలోనికి పరకాయ ప్రవేశం చేసిన కమ్యూనిస్టుల ద్వారా రాజ్యాంగంలోని ఆస్తి హక్కును రద్దుచేయాలని ఆందోళన ప్రారంభించారు. కమ్యూనిస్టులతో నైనా పొత్తు కలవటానికి సిద్ధంగా వున్న శ్రీ సుబ్రహ్మణ్యం లాంటి నాయకుల అండ వారికి లభిస్తోంది.

కాంగ్రెసు పార్టీ రెండుగా చీలిన తర్వాత దేశంలో సోషలిజానికి మరింత విలువ పెరిగింది. సోషలిస్టుకానివాడు దేశద్రోహిగా పరిగణింపబడే రోజు లొచ్చినాయి. పులిని చూచి నక్క వాతపెట్టుకొన్నట్టు ఇందిరా కాంగ్రెసు కన్నా నిజలింగప్ప కాంగ్రెసు సోషలిజమంటూ మరోమెట్టు పైకి వెళ్లేందుకు తాపత్రయపడుతూ వాస్తవ పరిస్థితిని గమనించలేదు.

ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా ఆస్తిని సంపాదించుకోవటానికి, కలిగివుండటానికి రాజ్యాంగంలో హక్కు కల్పించబడింది. ఈ ఆస్తి హక్కునురద్దుచేయాలని కమ్యూనిస్టులు, యంగ్‌టర్క్స్ ఆందోళన చేస్తున్నారు. రాగద్వేషాలతో సతమతమవుతున్న ఈ ప్రభుత్వం చేతులలో రాజ్యాంగానికి రక్షణ లేనప్పుడు ఆస్తిహక్కు చట్టబద్ధం చేసినా స్థిరత్వమే ముంటుంది ? భద్రత ఏముంటుంది ?

'ఆస్తి' ఉత్పత్తికి మూలం. మానవుని భద్రతకు ఆధారం. వ్యక్తి స్వాతంత్ర్యానికి పునాది. అది లేనిదాడు మానవజాతి తిరోగమనానికి నాంది పల్కటమే. పేదప్రజలకు సంతోషాన్ని చేయటమే. ఆస్తి నాశభద్రతకు మూలం అనుకొని మానవుడు అందుకు అధికంగా శ్రమిస్తేనే అధికోత్పత్తి సాధ్యం. కానినాడు ఉత్పత్తి కుంటుపడి, మానవుడు బానిసగా మారిపోయి దేశం సోషలిస్టుపాలనపుడుసుపుతుంది.

ఒక పక్క పేదలకు భూములు, ఇళ్లు లభింపచేస్తామని చెబుతూ మరోవంక ఆస్తి హక్కునురద్దుచేయాలనటం ప్రజలను మోసపుచ్చటం కాదా ? తన ఆస్తిపై తనకు హక్కులేనివాడు పేద కార్మికులకు అధిక వేతనాలై పోషిస్తాడంటుకు ? లాభాలలో వాటా తెలియకు ? పేదలకు బంజరు భూములు పట్టాలెందుకు ?

(తెనాలి) దావులూరి సోమశేఖరరావు,
కార్యదర్శి, పట్టణ స్వతంత్ర పార్టీ.

ప్రజాస్వామ్య రక్షణ

ఆర్యా!

ఒక్క ఎకరంనేల ఉన్నవాడు కూడా పెట్టుబడిదారుడే అవుతాడని, 'మార్క్సు నిర్వచించిన సామ్యవాదం చెప్పుతుండగా, "ఇండికేటు కాంగ్రెసువాదులు", "స్వంత ఆస్తిహక్కును రద్దుచేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలి" అని చెప్పుతుండగా, మన దేవాదాయశాఖా మాత్యులు శ్రీ రామలింగారెడ్డిగారు, ఆంధ్ర కాంగ్రెసు మంత్రులు ఇదివరకే భూమిసంస్కరణల పేరుతో జమీందారులు, ఈనాములు, ఖండ్రికలు అన్నీ రద్దుచేశారు గనుక, ఇకముందు ఆంధ్రలో అటువంటి పనులు జరగవలసిన అవసరం లేదు అని ప్రకటిస్తున్నారు. ఇది ఇండికేటు కార్యవిధానాలకూ సిద్ధాంతాలకు సమ్మతము అని తెలిసినవారెవ్వరూ నమ్మజాలరు. గౌరవ మాత్యులు ఆ విషయంలో భ్రాంతిలో ఉన్నారేమో అనుకోవలసి ఉంది.

"రాజ్యాంగబద్ధంగా పాలిస్తామని చెప్పి ప్రమాణంచేసి, ఇప్పుడు మందిబలంతో రాజ్యాంగాన్ని సవరించజూడటం ధర్మవిరుద్ధం, వంచన అనకతప్పదు. నెహ్రూజీ హయాములో వేలాది చిన్న ఈనాందార్ల జీవనవృత్తి మూడెకరాల భూమి కూడా ఒక్క కలంపోటుతోహరించి, 'కాకులను కొట్టి గద్దలకు వేసి" ఏమిసామ్యం సాధించారు ? ఇకముందు ఆస్తి అపహరణ శాసనాలు చేయబోవడం లేదనుట "నయవంచన మాత్రమే" అవుతుంది. "కౌలుదార్లకు భూమిహక్కులు ఇస్తామని" చెప్పడం కూడా ఒకవర్గం ప్రజలను మరొకవర్గం ప్రజలపై పురికొల్పి తుడిచిపెట్టే ఎత్తుగడలేకాని, నిజంగా కౌలుదార్ల శ్రేయస్సు కోరే పనికాదు. ఆత్మార్పణ సమిష్ఠి వ్యవసాయ పథకం అమలు చెయ్యడం కోసం, స్వంతభూములుగల రైతుల హక్కులను కూడా తొలగించనిదే సామ్యవాద పథకం పూర్తికాదని రైతుసోదరులు గ్రహించగలరు. నిజానికి కమ్యూనిజానికి సోషలిజానికి సిద్ధాంతంలో భేదంలేదు. 'అవ్వపేరే నుసలమ్మ' అన్న సామెత నిజం. అదే కార్యాచరణలో దమ్మర్జస్యం లేకుండా లక్ష్యాన్ని సాధించేది సోషలిజం అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మందిబలంతో రాజ్యాంగ విరుద్ధమైన శాసనాలు చెయ్యజూసడం, రాజ్యాంగాన్నే మార్చివేయజూసడంకంటే దపుర్జన్యం మరివేరే ఏమిటి ? అని తెలిసినవాళ్ళు ఎవరేనా అనుకుంటారు.

ప్రస్తుతంలో ప్రజాస్వామ్యానికి బలమైన పడిపోట్లే కనుపిస్తున్నవి. నిరంకుశ విధానం పెరుగుతోంది. ఈ తరుణంలో క్రప్రజాస్వామ్యం పరిరక్షించుకోవాలి అని తలపెట్టినవారు, సమీకరించి, ఆత్మరక్షణ దేశరక్షణ చేసుకోవలసి ఉంది. మనం కష్టించి స్వరాజ్యం సంపాదించుకొన్నది, నెహ్రూ కుటుంబానికి వారసత్వ హక్కుగా ధారపోయడానికి కాదని తెలిసికోవాలి.

(పిఠాపురం) ఆకొండి రాజారావు

దినఫలం

మాతన వ్యవహారాలకు: డిశంబరు 20 శనివారం - సాయంత్రం గం 6.32 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 21 ఆదివారం - సాయంత్రం గం 7.42 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం 3 - 36వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: డిశంబరు 20 శనివారం సాయంత్రంగం 6.32 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. మధ్యాహ్నం గం 1.59 వరకు ధ్వాంక్షయోగం మంచిదికాదు. తరువాత ధ్వజయోగం మంచిది. 21 ఆదివారం - సాయంత్రం గం 7.42 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. మధ్యాహ్నం గం 3.36 వరకు నక్షత్రం మంచిదికాదు.

జన్మదినఫలం: డిశంబరు 20 - ఈ వారంలో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కేంద్రీకరించవలసిన అవసరాలు. మీరు కన్న మొగవాళ్లకు లోనుపడిపోవడం వలన చేపట్టిన అవకాశాలను కోల్పోయే ప్రమాదం వుంది. ఉద్యోగంలో గౌరవం బాగానే ఉంటుంది. కాని మార్పులకోసం ప్రయత్నంచేయడానికి యిది సమయంకాదు. సాహిత్యకారులంగాల్లో మీ కృషికి స్వల్పలాభాలు వస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృషి చేస్తారు.

శనివారం 20 12. 1969
శ్రీ సౌమ్య నామ సం. 1891 మార్గశిర మాసం 29

మేషం

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. వ్యాపారాలు బాగా జరుగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు కలుగుతాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఇతరులకు సహాయం చేస్తారు. ఆర్థికపరిస్థితి సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృషి చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

వృషభం

లాభదాయకమైన వ్యవహారాల్లోనే పెట్టుబడులు పెట్టవలసి వస్తుంది. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. సోదరులతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. పునర్వసు నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి. పుష్యమి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. పోటీలలో పాల్గొంటారు. బంధు మిత్రులను కలుస్తారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

కన్య

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. ఉద్యోగంలో ము

నక్సలైట్లతో మితవాదుల ఏకవేత

నాగిరెడ్డి, సుందరయ్యలపైన, శ్రీకాకుళం నాయకత్వంపైన తిరుగుబాటు

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ లోను-ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలోను నక్సలైట్లలో తీవ్రమైన విభేదాలు వచ్చినట్లు కనిపిస్తోంది. వీరినుంచి త్వరలోనే మితవాద శక్తులను ఏరివేసే కార్యక్రమం ప్రారంభమైనా ఆశ్చర్యపడనక్కరలేదు. శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు విప్లవకారులు నాగిరెడ్డి, సుందరయ్య ప్రభృతులను విశేషంగా విమర్శిస్తున్నారు.

నక్సలైట్లు తమ శక్తులను కూడగట్టుకొనుచున్నట్లు శ్రీకాకుళంజిల్లాలోనమార్క్సిస్ట్ లెనినిస్టవర్గంవారు చెప్పారు. ఆదిభొట్ల కైలాసంను అరెస్టుచేసినప్పుడు నక్సలైట్ల ఉద్యమం కొంత తగ్గింది.

మార్క్సిస్టు—లెనినిస్ట్ నాయకులు మితవాదశక్తులను ఖండిస్తూ ఒక కరపత్రాన్ని ప్రకటించారు. "విముక్తి"కోసం ఉద్యమంలో చేరిన మితవాద శక్తులు "విప్లవ నిద్రోహు"శక్తులుగా మారాయని యీ కరపత్రంలో ఆరోపించారు.

ఈ కరపత్రంలో ఇకా యిలా పేర్కొన్నారు—"ఒకనాడు శ్రామిక వర్గాల నాయకులుగా,విప్లవాధినేతలుగా, నిజమైన కమ్యూనిస్టులుగా చెలామణి అయిన డాంగే, సుందరయ్య, రణదివే, నాగిరెడ్డి వగైరాలు పార్టీ కార్యకర్తలను మభ్యపెట్టలేక పోయారని, ప్రజలకళ్లలో దుమ్ముకొట్టడంలో విఫలులయ్యారని, యీ విప్లవద్రోహులఅసలురంగు పరీక్షాసమయంలో బయటపడిందని అందరికీ తెలుసు. ఇప్పుడు శ్రీకాకుళంజిల్లా నాయకత్వం పైతరతిలో చేరడంతో చరిత్రపునరావృతంఅవుతుందనే నానుడినిజమని నిరూపించబడింది."

నాయకత్వాన్ని దుయ్యబడుతూ "విప్లవమనే ఆశాజ్యోతికొరకై ఎదురు చూచిన ప్రజలలో ఈనాడు నిరాశ, నిస్పృహమిగిలాయి. మహాధ్యాయుడు మావోపేరు చెప్పుకుని విప్లవ పదజాలం దొర్లిస్తూ, ప్రజలనార్యకర్తలను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోజాలింది యీనాయకత్వం.... మిత్రులలో శత్రువర్గంగావున్న మీజిల్లా నాయకత్వాన్ని వదలించుకొని శత్రువుపై పోరాడి సాగించాలి. ...శత్రువు విజృంభించగానే ప్రజలను నమ్ముకున్న కార్యకర్తలను వదలి పలాయనం చిత్తగించడం, వారాల తరబడి గెరిల్లా దళాలకు కార్యక్రమాన్ని అందివ్వకపోవడం, వర్గశత్రువులనుమితవాదిగా అన్ని స్వాధీనపర్చుకున్న సందర్భాలలో నడవడి, బంగారం వగైరా విలువైనవన్నీ నాయకత్వం కబళించడం, కుదువపెట్టుకున్న వస్తువులను ప్రజలకు తిరిగి యివ్వాలని సిగ్గులేకుండా ప్రకటించడం, విప్లవకారుల కుటుంబాల పోషణగూర్చి తలచకపోవడం. ఒక్కొక్క కామ్రేడ్ చేతిలో పదో, పాతికో పెట్టి, స్వాధీనపర్చుకున్న ఆస్తి వివరాలడిగితే క్రమశిక్షణ ఆవే పత్రికలో రుళిపించడం. యిప్పటికైనా సంజాయిషీ చెప్పుకుని, విప్లవ పోరాటాలలో పాల్గొనడానికి నాయకత్వం ముందుకు వస్తే మించిపోయింది లేదు" అని పేర్కొన్నారు.

దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విప్లవకారులను ప్రస్తావించి యిలా పేర్కొన్నారు.

"ఏమన విప్లవ పోరాటాల్లో భాగం పంచుకుందామని పై జిల్లాలనుంచి రాష్ట్రేతర ప్రాంతాలనుంచి ఎందరో కామ్రేడ్స్ వచ్చారు. కాని నాయకత్వం తప్పుటడుగులు వేయడం, ప్రజలలోను, కార్యకర్తలలోను మునుపటి ఉత్సాహంలేక, నిరాశ నిస్పృహలు ప్రబలడం గమనించినవారు విప్లవంపేర జరుగుతున్న

(మిగతా 4 వ పేజీలో

కాంగ్రెస్ వాది 'అపహరణ ప్రహసనం

పాట్నా, డిసెంబర్ 19 : నిజలింగప్ప అనుకూల వర్గీయులైన కాంగ్రెస్ నాయకులు, మాంఫిర్‌కు చెందిన ఎ. ఐ. సి. సి. సభ్యురాలు శ్రీమతి ప్రేమాదేవిని "ఎత్తుకు" పోతున్నారని ఫిర్యాదురాగా, ఆమెను "రక్షించ"డానికి పరుగెత్తిన పోలీసులు ఆమె "స్వచ్ఛందం"గానే అహమ్మదాబాద్ కాంగ్రెస్‌కు వెడుతున్న విషయం తెలుసుకున్నారు.

తాము మొదట ఏ కాంగ్రెస్‌సభకు వెళ్లరాదని నిశ్చయించుకున్నామని, కాని రెండు గంటలపాటు నాయకులు తమకు నచ్చజెప్పడంతో అహమ్మదాబాద్ సభకు వెళ్లాలని స్వచ్ఛందంగానే నిర్ణయించుకున్నామని, శ్రీమతి ప్రేమాదేవి పాట్నా రైల్వేస్టేషన్‌లో పి.టి.ఐ. విలేఖరితో చెప్పారు.

బీహార్ శాసనసభా కాంగ్రెస్‌పక్షం నాయకుడు శ్రీ హరిహర్ ప్రసాద్‌సింగ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తాము శ్రీమతి ప్రేమాదేవి కారులో పాట్నా వస్తుండగా అభినరాయ్‌వద్ద పోలీసులు కారును ఆపారని, శ్రీమతి ప్రేమాదేవి వాంగ్మూలం రికార్డు చేసుకున్న అనంతరం తమను పోనిచ్చారని శ్రీ సింగ్ నవ్వుతూ చెప్పారు.

దొంగరవాణా అరికట్టే బిల్లు

త్వరలో రాగలదని లోక్‌సభలో మంత్రిప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : విదేశమారక ద్రవ్యనిబంధనలను ఉల్లంఘించే వారిపేర్ల జాబితాలను ప్రకటించేందుకు నిబంధనల రూపొందించబడినవని నేడు లోక్‌సభలో ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేతి ప్రకటించారు.

ఆదాయంపన్ను చట్టంలను ఉల్లంఘించే వారిపేర్లను-ప్రకటించడానికి సంబంధించిన నిబంధనలు ఇదివరకే నున్నవి.

విదేశమారక ద్రవ్యం నిబంధనల సవరణ బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ సేతి సమాధానమిస్తూ, పైవిధంగా తెలియజేశారు.

చర్య అనంతరం బిల్లును సభవారు ఆమోదించారు.

వస్తువుల దొంగరవాణాను అరికట్టడానికి గట్టిచర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు.

మంత్రి సమాధానమిస్తూ, ఈ విషయంలో అధికారులు తగుచర్యలు తీసుకుంటున్నారని త్వరలోనే సమగ్రమైన బిల్లు తయారు చేయబడగలదని కస్టమ్స్ సిబ్బందిని పురింత పటిష్ఠం చేయగలరని చెప్పారు.

వస్తువుల దొంగరవాణాను అరికట్టడానికి ఇంతవరకు తీసుకున్న చర్యల ఫలితంగా 1968 లో రు. 19.4 కోట్ల విలువ గల సామగ్రి పట్టుబడినదని ఈ యేడాదిలో రు. 24 కోట్ల విలువగల సామగ్రి పట్టుబడగలదని అధికారులు భావిస్తున్నారని ఆయన చెప్పారు.

తమ రెగ్యులర్ అభ్యర్థులకు తెలియజేయడమైనది.

రెగ్యులర్ అభ్యర్థులు పరీక్ష రుసుములు ఆయా పాఠశాలల ప్రధానాధ్యాపకులకు చెల్లిస్తే, ప్రధానాధ్యాపకులు ఆ మొత్తాలను నిర్ణీత తేదీలలోగా పంపేవీలు ఉంటుంది.

తెలంగాణా 12వ తరగతి పరీక్ష

దరఖాస్తు ఫారాలు పంపుకొనడానికి గడువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : 1970 జూన్‌మాసంలో జరుగనున్న తెలంగాణా ప్రాంతం హయ్యర్ సెకండరి సర్టిఫికేట్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షకు హాజరయ్యేందుకు 1970 జనవరి 9 వ తేదీలోగా పరీక్షా రుసుము, దరఖాస్తుఫారాలు పంపుకోవాలనీ, రు. 2 ల జరిమానాతో 1970 జనవరి 24వ తేదీవరకు వీటిని పంపుకోవచ్చునని తెలంగాణా ప్రాంతంలో 12వ తరగతి చదువు

తూర్పుగోదావరి జిల్లాలో రు. 200 కోట్లకుపైగా నష్టం

తుఫాన్ ఫలితాలపై బి ఎస్. మూర్తివివరణ: మిత్రాసంఘం సిఫార్సు- అసులుకు విజ్ఞప్తి

స్వకీయ విలేఖరి రాజమండ్రి, డిసెంబర్ 19:

ఇటీవలవచ్చిన తుఫానువల్ల తూర్పు గోదావరిజిల్లాలో కిలిగిన నష్టం రు 110 కోట్లు ఉంటుందనీ, ఈ మధ్య ఎడతెరపి లేకుండా నాలుగు రోజులపాటు కురిసిన వర్షంవల్ల నష్టం తుఫాను నష్టంకన్నా ఎక్కువగా ఉన్నదనీ కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి చెప్పారు.

తుఫాను వల్ల దెబ్బతిన్న కాకినాడ, కపిలేశ్వరపురం, రాజోలు, అమలాపురం, తర్పాటేట తాలూకాలలో పర్యటించి, ఢిల్లీ వెడుతూ శ్రీమూర్తి నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, ఆ ప్రాంతాలన్నీ వేళ్లతోసహా పరిపోయిన కొబ్బరి తోటలతోను, అరటి తోటలతోనూ, పాడైపోయిన వెరకు, వరిపంటలతోను బీభత్సంగా ఉన్నదన్నారు. తుఫాను వల్ల ఇంత నష్టం ఇంతకు ముందెన్నడూ కలుగలేదనీ, తుఫానుకు ఇటీవలి ఎడతెరపి లేని వర్షాలు తోడు కావడం వల్ల రైతులకు దెబ్బమీద దెబ్బ తగిలిందనీ, పంట పొలాలలో ఇప్పటికీ రెండడుగుల నీరు ఉన్నదనీఆయనచెప్పారు. తుఫానువల్ల ఈ జిల్లాలో కలిగిన నష్టం విలువ రు. 116 కోట్ల మేరకు ఉంటుందని ఆయన అంచనా వేశారు. అయితే ఈ మధ్య వర్షాలవల్ల కలిగిన నష్టం అంతకన్నా చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. డ్రయినేజికి సంబంధించి మిత్రా సంఘం చేసిన సిఫార్సులను అమలు చేసి ఉంటే, పంట పొలాల్లో ఈ నీటి నిల్వకు అస్కారం లేకుండా ఉండేదన్నారు.

ఈ సంఘం సిఫార్సులను అమలు చేయవలసి ఉన్నదంటూ. తుఫాను బాధితులకు వెంటనే సహాయం చేయవలసినదిగా కలెక్టరును రాష్ట్ర రెవిన్యూ, వ్యవసాయ, వైద్య శాఖ అధికారులను ఆయన కోరారు. రెమిషన్ ఇవ్వవలసినదిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధన సహాయం ఒక్కటే చాలదని, రెండవ పరిపంట వేయడానికి, తోటలను నాటడానికి విత్తనాలు, డబ్బు సహాయం చేయాలనీ ఆయన అన్నారు.

తుఫాను వల్ల కలిగిన బీభత్సమునకు ప్రధాన మంత్రి ఎంతో ఆందోళన చెందారని, ఆమె తప్పక సహాయం చేయగలరనీ అన్నారు. తాటాకు ఇళ్లు గాలికి చెదరిపోయినందున, పేదలకు ఉండడానికి ఆస్కారం లేదనీ, దీనికి తోడు పొలం పనులు లేనందున వారికి కూలిని ఆర్జించడానికి వీలు లేకుండా ఉన్నదని ఆయన చెప్పారు.

అహ్మదాబాదుకు నాయకుల రాక

(1 వ పేజీ తరువాయి)

టారు.

విమానాశ్రయం నుంచి గాంధినగర్‌వరకు గల 32 కిలోమీటర్ల మార్గం పొడవునా అనంతాక ప్రజానీకం శ్రీ నిజలింగప్పకు అభివాదాలు అందజేశారు. పలువోట స్త్రీలు, పిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారు. పుష్పమాలాలంకృతమైన వారు సీటుపై కూర్చుని శ్రీ నిజలింగప్ప ప్రజల అభివాదాలకు ప్రతిభివాదం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షునికి ప్రజలు పూలమాలలువేయడానికి వీలుగాఅక్కడక్కడకారును ఆపవలసి వచ్చింది. పాటశాలల విద్యార్థులు ముకుళిత హస్తాలతో రోడ్డు ప్రక్క బారులు తీరి నిలబడి ఉన్నారు.

సర్క్యూట్‌హౌజ్ వద్ద ఒక పాపాయి శ్రీ నిజలింగప్పకు పుష్పమాల వేసింది. పూలేగింపు స్వామి నారాయణ దేవాలయం దగ్గరకు వచ్చేసరికి 12 మంది వ్యక్తులు ఇండికేట్ జిందాబాద్ అని నినాదాలు చేసినప్పుడు శ్రీ నిజలింగప్ప చిరునవ్వు నవ్వారు. ఢిల్లీ దర్బార్ గాంధిబిడ్జిల మధ్య ప్రజా సమూహం క్రిక్కిరిసి ఉన్నది. రోడ్డుకు అటు ఇటూ ఖాళీ లేకుండా నిలబడి ఉన్నారు. ఇంట్లో వాళ్ళుసహా పలువురు నిలబడ్డారు.

ఖండసారి ఫ్యాక్టరీల్లో దిగుబడి పెరగాలి

ఉపముఖ్యమంత్రి హితవు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 :రాష్ట్రంలోని ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు, ఉత్తర ప్రదేశ్ ఫ్యాక్టరీలలో మాదిరిగా తమ దిగుబడిని 8 లేక 9 శాతానికి అభివృద్ధిపరచుకోవాలని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు హితవు చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలలో దిగుబడి 4న్నర శాతం మాత్రమే ఉంటున్నదనీ, ఇది దుబారా అని తాము అభిప్రాయపడుతున్నామనీ ఆయన అన్నారు.

నిర్మల్‌లో ఇటీవల అనిల్‌కుమార్ ఖండసారీ చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదిలాబాదు జిల్లాలో ఇలాంటి ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం ఇదే ప్రథమం. సభకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ జి. సి. వెంకన్న అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింగరావు తమ ప్రసంగం కొనసాగిస్తూ, 1959 లో తాము నిజామాబాద్‌లో మొట్టమొదటి ఖండసారీ చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిపిన దరిమిలా, ప్రస్తుతం 150 ఖండసారీ ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయనీ, ఇది తమకు ఆనందదాయకంగా ఉన్నదని అన్నారు.

అదిలాబాదుజిల్లాలో లఘుపరిశ్రమలను ప్రారంభించేందుకు, గోదావరి ఉత్తరకాలవ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టేందుకుగల అవకాశాలను ప్రభుత్వం పరిశీలించగలదని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శాసనసభ్యుడు శ్రీ నరసారెడ్డి మంత్రులిద్దరికీ స్వాగతం చెబుతూ, ఆదిలాబాద్ జిల్లాలో పుష్కలంగా లభించే కలప, వెదురు వినియోగించుకునేందుకు జిల్లాలో లఘుపరిశ్రమలను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

గోదావరి ఉత్తరకాలువ ప్రాజెక్టును సత్వరం చేపట్టేటట్లు చూడవలసిందిగా పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. గంగారెడ్డి ఉపముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ కమల్ వైన్ వందన సమర్పణం చేశారు

కౌలుతోపాటు బాధ్యతలను గుర్తించటం అవసరం

మెదకుజిల్లా పర్యటనలో మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : ప్రజాస్వామ్య వ్యవస్థలో కౌలుతోపాటు బాధ్యతలను కూడా గుర్తించటం అవసరం అని ఆటవీశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

మెదకుజిల్లా, జోగిపేట తాలూకా మీనూర్‌లో స్వాగత పత్రములకు సమాధానమిస్తూ, తెలంగాణా ప్రాంతం పర్యటనలో ఆవశ్యకమైన స్వాగతం ఇచ్చినందుకు జోగిపేట రైతులకు మంత్రి కృతజ్ఞత చెల్లించారు. గత శనివారంనాడు జరిగిన సమావేశానికి శాసనసభ్యుడు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

తెలంగాణా, ఆంధ్రప్రాంతంలోని ప్రజల ఆదాయ వ్యవహారాలలో తమ కెలాంటి వ్యత్యాసం కనబడలేదని మంత్రి చెప్పారు. ఒకే సంస్కృతి ఒకేభాషగల జనాన్ని విడదీయటానికి జరుగుతున్న విచ్ఛిన్నకర దోరణులు, రాజకీయపు పెత్తులను ఆయన నిరసించారు.

సామాన్య జనంయొక్క శ్రేయస్సును కోరేవారు ఎవరో, స్వార్థం కోసం అమాయక ప్రజలను మోసగించేవారెవరో వివర్శ చేయవలసిందిగా ప్రజలను సమాన పత్రములకు సమాధానం ఇస్తూ శ్రీ సి. రాజనరసింహ చెప్పారు. స్వార్థరహిత చేసే శుష్కనినాదాలకు మోసపోవలదని ఆయన రైతులను హెచ్చరించారు.

పరిసర అడవి భూమి కేటాయింపు విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని, ముఖ్యమంత్రి ప్రకటించి వున్నట్లుగా అర్హులైన భూమిలేని పేదలకు ఉగాదిలోగా భూమి పంపిణీచేయబడుతుందని మంత్రి చెప్పారు. జోగిపేట, సంగారెడ్డి తాలూకాలలో అనేక గ్రామాలకు విద్యుదీకరణ జరుగుతున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సర్వశ్రీ ఎన్. రామచంద్రారెడ్డి దుబ్బాక సమితి అధ్యక్షుడు దిగంబరరావు, చంద్రిప్పా ఆర్యా, నారాయణ కూడా మాట్లాడారు.

రైతుల అభ్యర్థనపై సంగారెడ్డి వద్ద నిర్మాణమవుతున్న రిజర్వు పోలీసు బ్యాక్సుకు సందర్శించారు.

ఎస్సారెపేట, గంగూరులలో కూడా మంత్రులకు స్వాగత పత్రములు సమర్పించబడినాయి. మంజీరాబరాజ క్రింద భూములు మునిగిపోయిన రైతుల ఇబ్బందులనుగూర్చి చూస్తామని వారు హామీ ఇచ్చారు.

నిజామాబాద్ జిల్లాలో శ్రీ శివం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 19: నిజామాబాద్‌లోని ప్రభాత్‌టాకీస్ సమీపాగల చేలలో 35 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీ శవం కనిపించింది. గొంతునులిమివేయబడటంవల్ల ఆమె మరణించినట్లు పోలీసు వర్గాలవారు తెల్పారు.

ఇది ధనాపేక్షతో జరిగిన హత్యలా కనిపిస్తున్నదని పోలీసులు పేర్కొన్నారు.

శవాన్ని పరీక్షనిమిత్తం పంపారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

విశాఖ మిల్లులో దౌర్జన్యం: ఒకని హత్య

ఐదుగురు కార్మికుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 19: విశాఖపట్టణంలో గత సోమవారంనాడు ఐదుగురు కార్మికులు దర్జన్యంజరిపినందువల్ల గాయపడిన ఒకవ్యక్తి మరణించాడని ఇక్కడ పోలీస్ ప్రధాన కార్యాలయానికి ఆలస్యంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఆంధ్రాస్టీల్ కార్పొరేషన్‌లోరింగ్ మిల్లు బలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న శ్రీ హరిపాల్‌సింగ్‌ను అతని సోదరుడు శ్రీ బల్జేన్ సింగ్‌ను మిల్లుకార్మికులు కర్రలతో కత్తులతోనూ కొట్టారు.

తాము ఎక్కువ కూలీ సంపాదించుకోగలిగేందుకు రెట్టింపు పని యివ్వడానికి సూపర్‌వైజర్ నిరాకరించడంతో తగాదా వచ్చింది.

శ్రీ బల్జేన్‌సింగ్ అక్కడికక్కడే మరణించాడు. శ్రీ హరిపాల్‌సింగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పోలీసులు ఈ సందర్భంలో ఐదుగురు కార్మికులను అరెస్టు చేశారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈరోజు విమానంలో ఢిల్లీ వెళ్లారు.

జామారబ్

శక్తివంతమైనది + రక్షణ తక్కువైనది

బాధ నివారిణి

80 సంవత్సరములు పైగా

లక్షలచే ఉపయోగించి బడినది

జామా-అయిల్-రబ్-ఇన్‌హేలర్

తలనొప్పి, జలుబు

బాధ వగైరాలకు

ఆఫీసు పో. బాక్స్ 518, హైదరాబాద్ పో. బాక్స్ 16460, బొంబాయి-16

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టుకార్పొరేషన్ కావలెను

ఆంధ్రప్రదేశ్ యందలి వివిధ జిల్లా హెడ్ క్వార్టర్లలో రు. 125—7—146—8—226—9—235—10—265 జీతం స్కేలుమీద, స్టెనో గ్రాఫర్ల ఉద్యోగములకు దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారిచే కోరబడుచున్నవి. స్కేలు యొక్క కనీస మొత్తంలో పైన పేర్కొనబడిన ఆదాయం రు 230/—

1. అర్హతలు: అభ్యర్థులు హైయ్యర్ సెకండరీ సర్టిఫికేటు పరీక్ష పాసై యుండవలెను. మరియు షార్టుహాండునందు లోయర్ గ్రేడు మరియు టైపురైటింగునందు హైయ్యర్ గ్రేడు ప్రభుత్వ టెక్నికల్ పరీక్ష పాసై యుండవలెను. అనుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యత గలదు.
2. వయస్సు: 1—1—70 తేదీ నాటికి 25 యేండ్లకు మించియుండరాదు. షెడ్యూల్డు తెగల మరియు షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులకు 5 యేండ్ల వరకు పొడిగించబడును.
3. రిజర్వేషనులు: భాలీలో 10% షెడ్యూల్డు కులముల / షెడ్యూల్డు తెగల వారికి కేటాయింపబడినది.
4. సామాన్య నియమములు: ఎన్నుకోబడిన అభ్యర్థి ఆంధ్రప్రదేశ్‌లో యెచ్చటైనా పని చేయుటకు సిద్ధముగా యుండవలెను. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వందు 3 సంవత్సరములు కాలం పనిచేయునట్లు లేక నోటీసుకుబడులు రు. 300/— చెల్లించునట్లు యిండెమ్నిటీ బాండు వ్రాసి యివ్వవలెను.

నిర్ణీత దరఖాస్తు ఫారములు రిక్రూట్‌మెంటు & ట్రైనింగ్ ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి నుండి వ్రాతపూర్వకమైన అభ్యర్థన పంపి పొందవచ్చును. ఈ అభ్యర్థనకు స్వంత అడ్రసుగల [25 పైసల] స్టాంపు అంటించిన 23cm × 10cm సైజు కవరు మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారికి చెల్లించునట్లు రు. 3/—లకు క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు జతపర్చవలెను. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 10—1—1970.

తేది: 12—12—69
హైదరాబాద్—20.

జనరల్ మేనేజరు.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల అభివృద్ధికి దీర్ఘకాలిక చర్యలు

కొత్త కాంగ్రెస్ మహాసభలో ప్రతిపాదించే తీర్మానం ముసాయిదాలో సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 :

దేశంలో విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల అభివృద్ధికి దీర్ఘకాలిక చర్యలు, పరిశోధన, అభివృద్ధి నిమిత్తం మొత్తం జాతీయోత్పత్తిలో కనీసం ఒక శాతం నిధుల కేటాయింపుకోరే ఒక సమగ్ర పథకాన్ని, బొంబాయి కొత్త కాంగ్రెస్ మహాసభలో ప్రతిపాదించబడే తీర్మానం ముసాయిదాలో పొందు పరచడం జరిగింది.

ప్రభుత్వరంగం సంస్థలు, ప్రైవేట్ రంగంలోని పెద్ద సంస్థలు సామర్థ్యం మెరుగు పర్చుకోడానికి, స్వావలంబన సాధించే దృష్టితో కొత్త ఉత్పత్తులను సంపాదించడానికి తమ మొత్తం వ్యాపారంలో తగు శాతాన్ని కేటాయించాలని ఆదేశించాలని ఈ తీర్మానం పేర్కొన్నది.

పరిశోధనా ఖర్చు పద్ధతిలో ప్రాధాన్యక్రమ నిర్ణయానికి ఒక యంత్రాంగం నిర్వాటుచేయాలని కూడా తీర్మానం కోరింది. ఇది ప్రధానంగా రాజకీయ నిర్ణయం అయినప్పటికీ, అర్హతగల నిపుణుల మద్దతు దీనికి ఉండాలని తీర్మానం పేర్కొన్నది. ఈ లక్ష్య సాధనకు విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనుగాని, జాతీయ విజ్ఞాన మండలిని గాని ఏర్పాటు చేయాలని తీర్మానం సూచించింది.

జాతీయ ప్రయోగశాలలో, ప్రైవేట్ రంగం పారిశ్రామిక ప్రయోగశాలలు, విశ్వవిద్యాలయాలను శక్తివంతం చేయాలని, దేశంలో గల పరిశోధనా శక్తినంతటినీ సమీకరించాలని తీర్మానం కోరింది.

అందుబాటులో ఉన్న శాస్త్రజ్ఞుల శక్తిని పూర్తిగా వినియోగించుకోవేందుకు, దానినింక అభివృద్ధి చేసేందుకు, నిర్ణయ కార్యకలాపాలకు సంబంధించిన వివిధ స్థాయిలలో శాస్త్రజ్ఞులు పాల్గొనడానికి ఏర్పాటుచేయాలని, విధానాల రూపకల్పన, నిర్వహణలో శాస్త్రజ్ఞులు పూర్తిగా పాల్గొనేలా చేయడానికి వారికి బాధ్యతాయుతమైన కీలక స్థానాలివ్వాలని తీర్మానం సూచించింది.

ఉన్నత ప్రమాణాలలో పరిశోధనకు అనుగుణమైన పని పరిస్థితులు, శాస్త్రజ్ఞులకు, సాంకేతికజ్ఞులకు వస్తురూపకమైన ప్రోత్సాహాలు సమకూర్చాలని, వారు ఒక పరిశ్రమనుంచి రుంరొక పరిశ్రమకు, పరిశ్రమలనుంచి పరిశోధనాలయాలు, విశ్వవిద్యాలయాలకు వెళ్లడానికి తగిన వేతనాలు, పని పరిస్థితులు సమకూర్చాలని తీర్మానం కోరింది.

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19 : రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ డిసెంబరు 22 వ తేదీ ఉదయం 10—05 గంటలకు విమానంలోన్యూఢిల్లీనుంచిహైదరాబాద్ వస్తారు. 23 వ తేదీ రాత్రి 8—15 గంటలకు విమానంలో మద్రాసు వెడతారు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఆయన అల్వార్ సమీపంలోని తమ సొంత ఇంట్లోనే బస చేస్తారు.

* * *

రాష్ట్ర నీటిపారుదలశాఖమంత్రి శ్రీ పీలం సిద్ధారెడ్డి డిసెంబరు 23 వ తేదీన హైదరాబాదునుంచి బండలింగపూర్‌కు బయలుదేరి వెడతారు. ఆరోజు సాయంత్రం అక్కడ విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించి, రాత్రికి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

* * *

సమీక్ష సంక్షేమ, యాంత్రిక సదుపాయాల శాఖమంత్రి శ్రీమతి రోజమిస్త్రీ ఈ 25వ తేదీన విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడతారు. అక్కడ ఆమె యాంత్రిక సదుపాయాల మంత్రితో డిసెంబరు 29 వ తేదీన చర్చలు జరుపుతారు. 30 వ తేదీన ఆమె మద్రాసు వస్తారు. మర్నాడు ఆమె, అక్కడ జాలీలు యాంత్రిక సదుపాయాలు, వినోద కార్యక్రమాల సంగతి తెలుసుకొంటారు. జనవరి 1వ తేదీ సాయంత్రం హైదరాబాదుకు తిరిగివస్తారు.

ముత్తాత

న్యూఢిల్లీ, డిశంబరు 19 : గొప్ప తత్వవేత్త, సాహితీకారుడు, యోగి అయిన శ్రీ శ్రీ అరవిందఘోష్ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. శ్రీ అరవింద శతజయంతి 1972 ఆగస్టు 15... జరుపుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు నెం. 21

సీలువేసిన టెండర్లు రిజిస్టరు కంట్రాక్టర్లమండి, మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థలమండియు సూపరింటెండింగ్ ఇంజినీరు వరంగల్ సర్కిల్, పి. డబ్లు. డి. [ఆర్&బి] హైదరాబాద్ వారిచే సాయంకాలము గం 3—30 లకు ఈ క్రింద పేర్కొనబడిన దినమున దిగువ చెప్పబడిన పనులకు కోరబడుచున్నవి.

టెండర్లు చేరిన దినమునకే సాయంకాలము గం 4—00 లకు [భారతకాలమానము] టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేసినవారి అనుమతి పొందిన వారిని [టెండర్లు తెరువబడు ప్రదేశమునకు రా అనుమతించబడుదురు.

వరుస సంఖ్య	పనిపేరు	కాంట్రాక్టు రకము	ఎర్నెస్టు మనీ ధరావత్తు	అడవను సెక్యూరిటీ ధరావత్తులు	పని పూర్తి చేయవలసిన కాలము	అమ్మకపు పన్నులో కలసిపోవడం టెండరు షెడ్యూలులెం ఒక్కటికి	టెండరు పుస్తకపు వెల	టెండరు షెడ్యూలు అమ్మకపు కాలము	అప్లికేషనులు టెండరు షెడ్యూలుకొరకు దాఖలు చేసికొనుటకు టెండరు షెడ్యూలు కొరకు వెలమతో ఆఖరు తేది.
1	2	3	4	5	6	7	8	9	10
1.	ఖమ్మం జిల్లాలో వ్యయాబజార్ వందు బాలుర ఉన్నత పాఠశాల నిర్మించుటకు.	ఫర్.ఎన్.	రు. 5000	7½% బిల్లుల నుండి మినహాయించబడును	6 నెలలు	రు. పై. 10.30	7.1.1970	2.1.1970 నుండి 5.1.1970 వరకు	30.12.69
2.	కరీంనగర్ జిల్లాలో 14 పడకల మరియు 9 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించుటకు.	డిటో	రు. 3918	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	ఖమ్మం జిల్లాలో బురుగమ్ పాడ్ ఎట్టూరునాగారమ్ లో

ఆసియా ప్రాంతంలో ఆర్థిక సహకారం

సమిష్టి భద్రతకు మార్గమని రాజ్యసభలో విదేశాంగ మంత్రి దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 19:

ఆసియా ప్రాంతంలోని దేశాల మధ్య ఆర్థిక సహకారం నెలకొంటే, అది సాన్నిహిత్యానికి, సదవగాహనకు నాంది కాగలదని, తద్వారా సౌభాగ్యం, సుస్థిరత సాధించబడి స్వీయ భద్రతకు హామీ వుండగలదని నిన్న రాజ్యసభలో విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

ఆసియా ప్రాంతంలో సమిష్టి భద్రత ఏర్పాట్లపై రష్యా చేసిన ప్రతిపాదన గురించి భారత్ అభిప్రాయంఏమిటనికొంత మంది సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

డాక్టర్ భగవాన్‌దాస్ (జనసంఘం) మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో భద్రతకు, 'రక్షణ దేవతగా' ఉండే పాత్రను నిర్వహించడానికి రష్యా చేస్తున్న ప్రయత్నాన్ని భారతప్రభుత్వం అంగీకరిస్తున్నదా అని అడిగారు. ఆసియా ఖండం భద్రత బాధ్యతను రష్యాగాని, అమెరికాగాని తెలుసుకోలేని ఆ అగ్ర రాజ్యంగాని స్వీకరించడాన్ని భారత్ అంగీకరిస్తుందా అని కూడా ఆయన అడిగారు.

శ్రీ దినేష్‌సింగ్ :

"రక్షణ దేవతలలో మాకు విశ్వాసం లేదు. పైగా గౌరవనీయ సభ్యునికి ఏలే అసలు దేవతలలోనే నాకు నమ్మకంలేదు. ఈ ప్రాంతం భద్రతకు సంబంధించినంతవరకు ప్రతి దేశం తన ప్రజలచేతనే రక్షించబడాలి. ఎవరో వచ్చి మరెవరినో కాపాడాలన్న అభిప్రాయం పూర్తిగా అసంతృప్తికరమైనది. మన భద్రతకు మనమే కృషి చేయాలి.

సమిష్టి భద్రతకు వాణిజ్యం ఉత్తమమైన మార్గం. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికిదిగుమతి, బహుపక్ష ఒప్పందాలను కుదుర్చుకోవడానికి మనం ప్రయత్నాలు చేస్తున్నాము"

సమిష్టి భద్రత ఒప్పందంపై రష్యా చేసిన ప్రతిపాదన, భారత్ బంధ విధానానికి వ్యతిరేకం కాదా అని శ్రీ సి. డి. పాండే ప్రశ్నించగా మంత్రి సమాధానమిస్తూ, భారత్ తన విధానాన్ని మార్చుకోలేదని, ఈ ప్రాంతంలో ఆర్థిక సహకారం పట్ల విశ్వాసం కలిగి ఉన్నదని చెప్పారు.

రష్యా ప్రతిపాదనపై భారత్‌విధానమేమిటో మంత్రి స్పష్టం చేయడం లేదని శ్రీ రాజ నారాయణ్ (ఎస్.ఎస్.పి.) ఫిర్యాదు చేశారు.

శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, భారత్, అఫ్గనిస్తాన్, ఇరాన్, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్యం, రవాణా ఏర్పాటుపై రష్యా చేసిన ప్రతిపాదన విషయంలో ఎట్టి పురోగతి సాధించబడలేదని చెప్పారు.

---:o:---

నవంబర్ 1న ప్రధాని మద్రాసు యాత్రి అసత్యం

రాజ్యసభలో మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : నవంబరు 1వ తేదీన ప్రధాని మద్రాసుకు వెళ్లనేలేదని, అందుచేత ఆ ప్రయాణానికి విమానదళ విమానాన్నిగాని మరో రకం విమానాన్ని గాని వినియోగించే ప్రశ్నలేదని రాజ్యసభలో రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు పేర్కొన్నారు.

శ్రీ తెంగారీ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన యీ విధంగా చెప్పారు. అక్టోబరు 6వ తేదీ మద్రాసుకు ప్రధాని వెళ్లారని, ఆ తరువాత అక్కడకు వెళ్లలేదని మంత్రి ప్రకటించారు.

డి. ఎం. కె. పార్టీ మద్దతును కోరడానికై నవంబర్ 1వ తేదీన రహస్యంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మద్రాసు వెళ్లినట్లు శ్రీమతి తారకేశ్వరీసిన్హా (ఎం. పి) నడే పడే ఆరోపణలు చేశారు.

గాంధీనగర్ కాంగ్రెస్ సభకు బొంబాయి నుంచి 2 వేలమంది హాజరు

బొంబాయి, డిసెంబర్ 19 : బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్‌కు చెందిన రెండు వేలమంది ప్రతినిధులు కార్యకర్తలు గాంధినగర్ కాంగ్రెస్ మహాసభలకు హాజరవుతున్నట్లు బి. పి. సి. సి. ప్రతినిధి నిన్న రాత్రి తెలియజేశారు.

ఆకాశవాణి పక్షపాత ధోరణి

లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ : ఎ.ఐ.ఆర్.పాత్రకు మంత్రి గుజాల్ సమర్థన

న్యూఢిల్లీ, డిశంబర్ 19 : జైపూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశం అనంతరం, రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్నప్పుడు కాంగ్రెస్‌లో చిలికి తర్వాత ఆకాశవాణి పాత్ర నిన్న లోక్‌సభ ప్రశ్నోత్తరాల కాలంలో వివిధ ప్రతిపక్షాల విమర్శలకు గురి అయింది.

అయితే వార్తలు, వ్యాఖ్యల విషయంలో ఆకాశవాణి వ్యవహరిస్తున్న తీరుపై వచ్చిన ఆరోపణ లన్నింటిని సమాచార శాఖామంత్రి శ్రీ గుజ్రాల్ తిరస్కరించారు. వార్తలను అందజేయడంలో ఆకాశవాణి నిష్పాక్షికంగా, న్యాయంగా వ్యవహరిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆకాశవాణి పాత్రను గురించి దర్యాప్తు జరపడానికి పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలన్న కోరికను ప్రతిపాదిస్తూ, గడచిన జులైనుంచి ఆకాశవాణి ప్రసారం చేసిన ప్రధాన వార్తల బులెటిన్లు పార్లమెంటు లైబ్రరీలో వుంచబడినవని శ్రీ గుజ్రాల్ తెలిపారు. సభ్యులు వాటిని పరిశీలించి, తమ అభిప్రాయాలు తెలిపిన తర్వాత సంఘం నియామకం విషయం పరిశీలించవచ్చునని ఆయన అన్నారు.

అంతకు ముందు కేంద్ర కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. పాణిగ్రాహి మాట్లాడుతూ, ఆకాశవాణి పాత్రను సమర్థించారు. వివిధ రాజకీయ పక్షాలలో అంతఃకలహాలతో సమస్త దేశంలోని వివిధ రాజకీయ పరిణామాలను, క్రమంగా, సరిగా ఆకాశవాణి ప్రతిబింబిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ పక్షానికి చెందిన శ్రీ పి. పి. వర్మ మాట్లాడుతూ, పార్లమెంటు కార్యక్రమాలను గురించిన ఆకాశవాణి ప్రసారాలలో పాలకపక్షం సభ్యులకు తక్కువ కాలం కేటాయించబడుతున్నదని చెప్పారు. ఈ పరిస్థితిని సరి చేయాలని ఆయన కోరారు.

శ్రీ పి. పి. వర్మ ప్రశ్నకు శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ, పార్లమెంట్ ఉభయసభల కార్యకలాపాలకు సంబంధించి ఆకాశవాణిలో ప్రసారయోగ్యమైన 10 నిమిషాల కార్యక్రమంలో, అప్పుడు పాల్గొన్న సభ్యులందరి పేర్లు చెప్పడానికి యత్నిస్తున్నామని చెప్పారు. పాలక కాంగ్రెసు సభ్యుల పేర్లనుగాని, పి ందీలో మాట్లాడిన వారి పేర్లనుగాని చెప్పరాదన్న విధానం ఏమీ లేదని ఆయన తెలిపారు.

ఆకాశవాణిని ప్రత్యేక కార్పొరేషన్‌గానీయాలన్న దాందా సంఘం విధాన్ సంగతి ఏమిటని శ్రీ ఎస్. ఎస్. కోఠారి ప్రశ్నించగా, ఇది ప్రత్యేక ప్రశ్న అని సభాపతి అన్నారు.



ఈ నెల 16 న జరిగిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ 10వ క్రీడోత్సవాల ముగింపు సభ సందర్భంలో ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సతీమణి శ్రీమతి రాఘవమ్మ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. సభకు శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

ఇతర ప్రాంతాలతో దీటుగా తెలంగాణాలో విద్యుచ్ఛక్తిసరఫరా

ఈ సంవత్సరం మరో 700 గ్రామాలకు విద్యుదీకరణ:శ్రీ జె.వి. నరసింగరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఆదిలాబాద్, డిసెంబరు 19: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆఖరుకు మరో 700 గ్రామాలకు తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సౌకర్యం జరగటంతో ఈ ప్రాంతంలో 25 శాతం గ్రామాలలో విద్యుదీకరణ జరిగినట్లు అవుతుందనీ, అంటే, రాష్ట్రం మొత్తంతో గానీ, ఆంధ్ర కోస్తా ప్రాంతంగానీ సాటిగా ఈ అభివృద్ధి దీటుగా వుంటుంది.

ఈ విషయం, ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సోమవారం నాడు లక్సెట్టిపేట వియోజక వర్గంలోని లక్ష్మీపుర గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

మొత్తం రాష్ట్రంలో 27.2 శాతం, కోస్తా ప్రాంతంలో 24.2 శాతం గ్రామాలలో విద్యుదీకరణ జరిగిందనీ ఆయన వివరించి చెప్పారు.

ఈ సందర్భంలో ఉపముఖ్యమంత్రికి గ్రామవాసులు వారు సన్మానపత్రం సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాకు తమ నియోజకవర్గానికి ఉపముఖ్యమంత్రి సేవలను శ్లాఘించారు. ఇంకా కొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలని విన్నవించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుంచీ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ శ్రీ నరసింగరావు తాము విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా నియమించబడినప్పుడు మొత్తం తెలంగాణాలో 20 గ్రామాలలో మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా వుండేదనీ, ఈ నాడు 2 వేల గ్రామాలకు పైగా విద్యుచ్ఛక్తి లభ్యం అవుతున్నదనీ, ఈ ఆర్థిక సంవత్సరం చివరకు మరో 700 గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందనీ వ్యవసాయ అవసరాలకు తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి కనెక్షనులు 58 వేలు కాగలవనీ శ్రీ నరసింగరావు వివరించారు.

ఆదిలాబాద్ జిల్లాలో 202 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వచ్చిందనీ ఈ సంవత్సరం మధ్యలో ఏలో 86 గ్రామాలకు సరఫరా అవుతుందనీ అన్నారు.

ఈ ప్రాంతీయ అభివృద్ధి పథకాలజయప్రదం చేయటంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలనీ, "మనవర్ధిల్లుతూ, ఇతరులను కూడా బాగు పడనిచ్చే" మంచి దోరణిని అలవర్చుకోవాలనీ ఉపముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని పై నిజలింగప్ప దాడుల

19మంది కాంగ్రెసు ఎం.పీ ల ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : ప్రధానమంత్రిపై శ్రీ నిజలింగప్ప చేస్తున్న దాడులు, ఆయన స్థైర్యాన్ని బుజువు చేస్తున్నాయని 19 మంది కాంగ్రెసు ఎం. పీ.లు నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసువాదులలో అత్యధిక సంఖ్యాకుల మద్దతు కోల్పోయినప్పటికీ, ఇంకా తాను కాంగ్రెసు గద్దె పైనే ఉన్నట్లు చెప్పుకుంటున్న శ్రీ నిజలింగప్ప ప్రధాన మంత్రి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, దురాశతోనూ వ్యవహరిస్తున్నారని అలోచించడం ఆశ్చర్యకరంగా ఉన్నదని ఈ ప్రకటన విమర్శించింది.

ఆయనకు ప్రతినిధులలో గాని, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలలోగాని, ఎ. ఐ. సి. సి.లో గాని, పార్లమెంటు సభ్యులలోగాని, శాసన సభ్యులలోగాని అధిక సంఖ్యాకుల మద్దతు లేదు

శ్రీ నిజలింగప్ప ప్రధాన మంత్రి మీద ప్రయోగిస్తున్న భాష జనసంఘం భాష దీని వల్ల ఆయన తన కొత్త యజమానులను మెప్పించగలరేమో కాని, దేశంలో కోట్లాది జనం ఆయనను గర్హించడం తథ్యం అని కూడా ప్రకటన పేర్కొన్నది.

"అక్షయపాత్రం"

సి. బి. గుప్తా

న్యూఢిల్లీ, డిశంబరు 19: ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా "అక్షయ పాత్రం" —నిత్యం పచ్చగా, నాశనరహితంగా వుండే చెట్టు అని, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్‌రామ్ సుభగ్‌సింగ్ పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో గుప్తా మంత్రి వర్గాన్ని పడగొటే ప్రయత్నాల "వైఫల్యం" పట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

ముదాసు కొత్త షరీఫ్

మద్రాస్, డిసెంబర్ 17 : అమాల్ మేషన్సు చైర్మన్ శ్రీ ఎ. శివశైలం మద్రాస్ షరీఫ్‌గా నియమించ బడినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు.

శ్రీ సుందర్‌లాల్ నవాలా స్థానే శ్రీ శివశైలం నియుక్తులైనారు.

కాకినాడలో ఉపాధ్యాయ పండిత పరిషత్

డిశంబరు 27, 28 తేదీలలో

కాకినాడ, డిసెంబరు 19 : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆవ్వాన సంఘపు అధ్యక్షులు డాక్టరు కె. రామచంద్రరావు ఈ క్రింది విజ్ఞప్తి చేయుచున్నారు.

డిసెంబరు నెల 27, 28 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పండిత పరిషత్ సభలు కాకినాడ సూర్యకళామందిరంలో జరుగుతుందని ఇందు అష్టావధానము, కవి సమ్మేళనము, భువన విజయము మొదలగు సాంస్కృతి కార్యక్రమములు ఏర్పాటు చేయబడినవి అని ఇందు ఆంధ్ర దేశములోని సుప్రసిద్ధ పండితులు, విద్వాంసులు ఇందు పాల్గొనుచున్నారని ఈ సమావేశములో ఉపాధ్యాయ పండితులేగాక, సంస్కృత, తెలుగు, హిందీ మొదలగు వివిధ సమస్యల ప్రభుత్వము వారికి తెలుపజేయుటకుగాను ప్రత్యేక చర్చా కార్యక్రమములు కూడా ఏర్పాటు చేయబడినవి, ఉపాధ్యాయ పండితులకు భోజనము సౌకర్యములు ఏర్పాటు చేయబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ పండితులు ఈ సభలకు విచ్చేయ వలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నారు. వివరములకు శ్రీ పి. ఎస్. శాస్త్రి, ఎం.బి.టి. కంపెనీ, పోను 396, దేశాలపేట, కాకినాడ -1 కు వ్రాయవలసినదిగా కోరుతున్నారు.

ఆకా

ఆదివారం, డిశంబరు 21

హైదరాబాదు—ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.25 పండేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 స్తుతిమాల 8.30 వప్పు సోమేశ్వరరావు: వీణ.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 రంగుల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 "లెజెండ్".

సా:—5.55 ప్రసారవిశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 సంగీతోత్సవం 8.30 మీరు కోరిన పాటలు 9.15 ప్రసంగం 9.30 సంగీతోత్సవం 11.30 జనగణమన.

హైదరాబాద్—బి

ఉ:—6.30 పండేమాతరం 6.35 సుగమ సంగీత 7.00 పల్లెకార్యక్రమము.

మ:—2.00 చిత్రజల్లు 2.20 సుగమ సంగీత 2.30 బచ్చోంకేలియ.

రా:—8.00 సర్కస్ 8.30 డాగర్ సోదరులు 9.00 చిత్రజల్లు 10.00 పాశ్చాత్య సంగీతోత్సవం10.30 హిందూస్థానీసంగీతం.

మ: -11.55 మా సంగీతమునకు12.00 వీణ 12.30 సూర్యకాంతి 1.00 వీణ 1.40 వాద్యగోష్ఠి 3.00 శ్రోతలకోరినపాటలు 3.30 నాటిక 4 -30 సంగీతోత్సవం

సా: -5.30 కార్మికుల కార్యక్రమము 6.15 సంగీతోత్సవం 8:30 వాద్యసంగీతం 9.15 ప్రసంగం 9.30 సంగీతోత్సవం 11.30 జనగణమన.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada Editor : S. Sambhu Prasad, Phone : Vijayawada 5667 & 5226.

తూర్పు యూరప్ దేశాలతో రూపాయిచెల్లింపుతో వాణిజ్యం

రాజ్యసభలో విదేశవాణిజ్యమంత్రి శ్రీ భగత్ సమర్థన

న్యూఢిల్లీ, డిశంబర్ 19:

తూర్పు యూరప్ దేశాలతో రూపాయి చెల్లింపు ఆధారంగా సాగుతున్న వాణిజ్యఒప్పందాలను నిన్న రాజ్యసభలో విదేశ వాణిజ్యమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ సమర్థించారు.

ఈ దేశాలతో మన వాణిజ్యం గత పది ఏళ్ళలోను, ఇతర దేశాలతో వాణిజ్యం కంటే చాలా అధికంగా వృద్ధి చెందింది. అని కూడా అన్నారు.

రూపాయి వాణిజ్యం పటిష్టంగా తూర్పు యూరపు దేశాలతో వాణిజ్యానికి సంబంధించి భారత్‌కు నిల్వలు వున్నవనీ, ఇతర దేశాలతో మన వాణిజ్యం దాదాపుగా కూడావుంది అనీ ఆయన అన్నారు.

తూర్పు యూరపు దేశాలతో వాణిజ్యం భారత్‌కు లాభదాయకంగా లేదని శ్రీ సి. డి. పాండే శ్రీ ఆర్. టి. పార్థసారథి చేసిన విమర్శకు శ్రీ భగత్ సమాధానం చెప్పారు.

యుగోస్లావియా, రష్యా వంటి కొన్ని తూర్పు యూరపు దేశాలు బంగారం చెల్లింపులు బంగారం రూపేణా చెల్లించవలసిందని పట్టుబడ పడుతున్నవనీ, ఈ దేశాలతో రూపాయి చెల్లింపు వాణిజ్య ఒప్పందాలను విషయం అంతటినీ ప్రభుత్వం పునః పరిశీలించాలనీ శ్రీ పాండే అన్నారు.

భారత్‌నుంచి దిగుమతి చేసుకొనిన వస్తువులను చాలా తూర్పు యూరప్‌దేశాలు మేము ధరలకు తిరిగి ఎగుమతి చేస్తున్నదనీ యిటువంటి ఫిర్యాదులు అనేకం తాము, చూపించగలమని శ్రీ పార్థసారథి అన్నారు.

రూపాయి చెల్లింపు వాణిజ్య ఒప్పందాలు ఏ దేశాలతో వున్నయో ఆ దేశాలు దాదాపు వాటితో, ఆ దేశాలలోని వాణిజ్య సంస్థలకు ఎగుమతి, దిగుమతిధరలు నామాలను యీ క్రింది క్లాజులు చేరువలసిందిగా సిఫార్సు చేయవలసిందని అయా ప్రభుత్వాలతో అవగాహనకు రావటం జరిగిందని అంతకు ముందు శ్రీ ఎ. డి. మణికి జవాబిస్తూ భగత్ తెలియజేశారు. ఆ క్లాజు యీ విధంగా వుందని మంత్రి వివరించారు.

ఈ ధరలు నామాలో పేర్కొనబడిన ధర, భారతదేశపు రూపాయి ప్రస్తుత అసలు విలువ ఒకరూపాయిలో 0118489 గ్రాముల మేలిమి బంగారం వుంటుంది పై ఆధారపడి వున్నది. ఈ రూపాయి అసలు విలువ మార్కెట్టయితే అధికార రిత్యా బంగారం విలువ మార్చిన సందర్భంలో తప్ప పెరుగుతూ ఉండదని ఆయన అన్నారు.

ఈ ధరలు నామా క్రింద అందజేస్తున్నవి ఇంకా చెల్లించవలసిన మొత్తాలు ఇంకా అందజేయవలసిన సరుకు వీటి క్రింద ఇవ్వవలసిన మొత్తమును గాని, భారతదేశపు అసలు విలువలు వచ్చిన మార్పుకు అనుగుణంగా నిర్ణయించటం జరుగుతుందని.

సభ్యుడు సూచించిన విధంగా యుగోస్లావియా భారత్‌ను చెల్లింపులో బంగారంలో జరపాలని పట్టుపట్టటం లేదని శ్రీ పాండేకు శ్రీ భగత్ తెలిపారు. పరస్పర వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం అనుకొంటున్నట్లు యుగోస్లావియా చెప్పిందని ఇంకా యీ విషయంలో చర్చలు జరుపుతున్నదనీ ఆయన అన్నారు.

భారత్‌నుంచి కొన్ని వస్తువులను తూర్పు యూరపు దేశాలు తిరిగి ఎగుమతి చేస్తున్నట్లు కొన్ని ఫిర్యాదులు వచ్చినట్టు అంగీకరించి ట్టి వ్యాపారం స్పెక్యులేటివ్ స్థాయిలో జరగటం లేదనీ, ఎప్పుడు కేసులు అందితే అప్పుడు అయా దేశాల ప్రభుత్వాలతో వాటి విషయం వాకబు తగు చర్యలు తీసుకోవడానికి జరుగుతుందనీ యీ దేశాలతో కుదురుకొన్న ఒప్పందాల ప్రకారం, భారత్‌నుంచి కొనిన వస్తువులు ఆ దేశాలలోనే వినియోగానికి వుద్దేశించబడినవి గానీ, తిరిగి ఎగుమతి చేయబడటం జరిగితే భగత్ స్పష్టం చేశారు.

---:o:---

బెంగుళూరు డిసెంబర్ 19 : శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్. హెగ్డే పట్టు కత్వాన గల శాసనసభా కాంగ్రెస్ పక్షం నాయకత్వం చేర్చుకొనడం జరిగింది.

తప్పక చూడండి!
సంతు, తంతు మహేంద్ర జాలంతో విజయుడు భార్యాతిలక్షి కమలకిపైన శృంగారనృత్య విద్యాప్రతిభతో ఆంధ్రప్రజల్ని, మనుజులనూ సతిహస్తులలో ప్రత్యేక సౌందర్యాలతో అలరించిన ముద్దుగుమ్మలతో నిండిన
సంజీవనాగిరెడ్డి
గండర గండడు
మూవీ ఆర్టస్ సంస్థ
నిర్మాతలు: మూవీ ఆర్టస్ సంస్థ, రచయిత, దర్శకుడు: కె. శంకర్

అన్ని తరగతుల ప్రేక్షకులను అమితంగా ఆకర్షిస్తూ....
శుక్రవారం
దిగ్విజయంగా
ప్రదర్శింపబడుచున్న
మహాభారత చిత్రము
కౌముది ఆర్టు పిక్చర్స్ వారి
పాండవ వనవాసము
దర్శకత్వం G. కామేశ్వరరావు
సంగీతం A.S.R. ఆంజనేయులు

విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్
మెప్పించ చేయడానికి తయారైంది
సార్థకమైన ఫిల్టరు సంపూర్ణమైన రుచి
ప్రతివోటా పొగత్రాగేవారు సౌమ్యమైన పొగత్రాగటంకోసం విల్స్ ఫిల్టర్‌కే అలవాటును మార్చుకుంటారు. విల్స్ బ్రిస్టల్ ఫిల్టరు సౌమ్యమైనే కాగలో వాస్తవికమైన రుచినికూడా కలిగిస్తుంది. విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్‌తో పొగత్రాగడంలో ఉత్తమమైన సంతృప్తి మేళవింపబడి విశిష్టతను వీర్చిన వర్జీనియా పొగాకుల పూర్తి రుచిని సంపూర్ణంగా అనుభవిస్తారు. ఫిల్టర్ సిగరెట్టు అత్యుత్తమంగా వుండి సంపూర్తిగా రుచిని విశిష్టతను కల్గించటానికే విల్స్ బ్రిస్టల్ తయారైంది.
10 కు 55 పై
గౌరవాత్మకమైన విల్స్ సంస్థ యిచ్చు హామీ

ఆంధ్రపోలీస్ ఓటమి

రోవర్స్ ఫుట్‌బాల్ సెమిఫైనల్లో మఫత్‌లాల్

బొంబాయి, డిశంబరు 19: నిన్న ఇక్కడ లోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లో హైదరాబాద్‌జట్టు ఆంధ్రప్రదేశ్ పోలీసుపై, బొంబాయిటీము మఫత్‌లాల్‌గ్రూపు 4—0 గోలులతో దించి సెమిఫైనలులో అడుగుపెట్టింది.

విరామ సమయానికి బొంబాయి జట్టు 2—0 గోలులు ఆధిక్యతలో వుంది.

నాలుగు గోలులనూ ఇన్‌సైడ్ రైట్ రంజిత్‌ఖాపా సాధించడం మరొక విశేషం.

ద్వితీయార్థం 18వ నిమిషంలో నాల్గవ గోలు సాధించబడ్డాక బొంబాయివారు ఆంధ్ర పోలీసులను ఆటబొమ్మలుగా తొంచారు అంటే అతిశయోక్తి లేదు.

ఆంధ్రజట్టు కోర్కెపై వాయిదా

కలంబో, డిశంబరు 19: వచ్చేనెలలో అక్కడ జరుగనున్నదక్షిణభాగపు ప్రాంత ఫుట్‌బాల్ పోటీలు ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షునిపై వాయిదాపడ్డాయి. తాము అనేక కార్యక్రమాలలో నిమగ్నమై వున్నందున జట్టు ఎన్నికకు తగు వ్యవధి కావాలని వారు కోరారు.

సంగ్రహ వార్తలు

హైదరాబాద్‌లో మెయిన్ ఉడ్‌లాండ్ గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంట్‌లు వచ్చే ఫిబ్రవరిలో జరపడానికి హైదరాబాద్ క్రికెట్ సంఘం కార్యవర్గం నిర్ణయించింది.

భారత్, సింహళుల మధ్య క్రికెట్ జట్ల మధ్య ఐదవ టెస్ట్ పోటీ మద్రాసులో జనవరి 30 నుంచి మూడు రోజులు జరుగుతుంది.

అంతర్విశ్వ విద్యాలయ టేబుల్‌టెన్నిస్ పోటీలు. తిరుపతిలో పోటీలు డిశంబరు 22వ తేదీ నుంచి కలకత్తాలోని లిటిల్ థియేటర్ స్టేడియంలో జరుగుతాయి 34 విశ్వవిద్యాలయాలు పాల్గొంటాయి.

డిశంబరు 23వ తేదీనుంచి పాలేరులో జరిగే దక్షిణ మండల అంతర్విశ్వ విద్యాలయ చెస్సర్ పోటీలో పాల్గొనగల సభ్యులు, జట్టుకు అరవింద్ అయ్యరాలు, పి. అమృతరావు, వి. రాజుల్ (ఆదిమాంధ్రాలు) వి. ఆల్బర్ట్ శ్రీ మద్రాసు యూనివర్సిటీలో ఎన్నికయారు.

క్రీడారంగం